# తాగునీటి సమస్య తీర్చండి: విరాట్ నగర్ ప్రజలు



ఒంగోలు విరాట్ నగర్ ప్రజలు యువ నేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పిం చారు. గత కొన్నేళ్లుగా మా ప్రాంతంలో తాగునీటి సమస్య ఎదుర్కొం టున్నాము. పలుమార్లు నగరపాలక సంస్థ అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేదు. ఒంగోలు నగరంలో కొత్తగా ఓవర్ హెడ్ ట్యాంకు, పైప్ లైన్ల నిర్మాణానికి గత టిడిపి ప్రభుత్వం రూ.173 కోట్లు మంజూరు చేసింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులు చేపట్టడంలో విఫలమ య్యారు. 30ఏళ్లక్రితం ఏర్పాటైన తమ కాలనీలో తాగునీటి సమస్య అపరిష్కృతం గానే ఉంది. టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మాకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకోండి.

**ఇంటింటికీ తాగునీటి కుళాయి**

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి పన్నుల బాదుడుపై ఉన్న శ్రద్ధ ప్రజలకు గుక్కెడు నీళ్లివ్వడంపై లేదు.గత టిడిపి ప్రభుత్వంలో ఒంగోలు నగరంలో నీటి కొరత తీర్చే నూతన తాగునీటి పథకానికి రూ.173కోట్లు మంజూరు చేస్తే, సైకో ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక పనులు నిలిపివేసింది. టిడిపి మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పథకాన్ని పూర్తిచేసి ఇంటింటికీ తాగు నీటి కుళాయి అందిస్తాం. నగరంలో రోడ్లు, డ్రైనేజి ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

# ఇంటి పన్ను విధానం మార్చాలి: 21వ డివిజన్ ప్రజలు

ఒంగోలు నగరం 21వడివిజన్ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గతంలో అస్తిపన్ను రెంట ల్ ప్రాతిపదికన విధించేవారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క ఆస్తివిలువ ఆధారిత పన్ను విధానం అమలులోకి తెచ్చారు. దీంతోపాటు ప్రతిఏటా అదనపు పన్ను భారం మోపుతున్నారు. దీనివల్ల గతంతో పోలిస్తేపన్నుల భారంభారీగా పెరి గి తీవ్రఇబ్బందులు పడుతున్నాం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత పన్నుల విధానాన్ని అమలు చేయండి.

**పన్నుల విధానాన్ని సమీక్షిస్తాం**

భారతదేశంలో ఎక్కడా లేని పన్నుల విధానాలను ఏపిలోనే అమలుచేస్తున్నారు. చరిత్రలో చెత్తపై పన్నేసిన ఏకైక చెత్త ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమే. అడ్డగోలు పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై లేదు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షించి భారాన్ని తగ్గిస్తాం. పట్టణాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయా లు కల్పిస్తాం.

# దాడులు అరికట్టాలి: ఆర్యవైశ్య సామాజికవర్గీయులు

ఒంగోలు సివిఎన్ రీడింగ్ రూమ్ వద్ద ఆర్యవైశ్యసామాజికవర్గీయులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పిం చారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ నుండి గత నాలుగేళ్లలో మాకు ఒక్క రూపాయి లబ్ది చేకూరలేదు. కేంద్రం తెచ్చిన ఈబీసీ చట్టంలో ఆర్యవైశ్యులకు 5శాతం రిజర్వే షన్ కల్పించాలి. వ్యాపారస్తులపై జరుగు తున్న దాడులను అరికట్టేందుకు చర్యలు తీసు కోవాలి. మాపై దాడులు జరిగిన సమయంలో పోలీసుస్టేషన్‌కు వెళితే మమ్మల్ని పట్టించుకోవడం లేదు.పేద ఆర్యవైశ్యులకు టీడీపీ పాలనలో కేటా యించిన టిడ్కో ఇళ్లు, రేషన్ కార్డులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది.పేద ఆర్యవైశ్య విద్యార్థులకు విదేశీ విద్య అం దించడానికి కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించాలి.



**ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తాం**

జగన్ అండో కో జె-ట్యాక్స్ విధానాల కారణంగా ఆర్యవైశ్యులు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారు. రకరకాల పన్ను లతో వ్యాపారులను వేధింపులకు గురి చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అక్రమా లను ప్రశ్నించిన వ్యాపార ప్రముఖులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తాపై గంజా యి కేసు బనాయించి జైలులో పెట్టారు. నంద్యాల మండీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరువీధి వెంకటసుబ్బయ్య కిరాతకంగాచంపిన రౌడీలుదర్జాగా రోడ్ల పై తిరుగుతున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే అవకా శం కల్పిస్తాం. అనవసరమైన పన్నుల భారాన్ని తగ్గించి వ్యాపారులను ప్రోత్సహి స్తాం. ఆర్యవైశ్యుల్లో పేదలకు ఇళ్ల స్థలా లు కేటాయిస్తాం.ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి, చిరువ్యాపారు లకు సబ్సిడీరుణాలు అందజేస్తాం.పేద ఆర్యవైశ్య విద్యార్థులకు విదేశీవిద్య పథకాన్ని అమలుచేస్తాం.

# దాడులు అరికట్టాలి: ఒంగోలు ముస్లిం మైనారిటీలు

ఒంగోలు ఎంహెచ్‌ఆర్ ఫంక్షన్ హాలు వద్ద ముస్లిం మైనారిటీలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించా రు. ముస్లింలపై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. ముస్లింలకు ఇస్లామిక్‌బ్యాంకు ఏర్పాటు చేయాలి. ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఏర్పా టుకు కృషిచేయాలి. టీడీపీ పాలనలో ఇచ్చిన దుల్హన్ పథకాన్ని పునరుద్ధరిం చాలి. వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించేం దుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. హజ్ హౌస్ నిధులను కేవలం మైనా రిటీలకే ఖర్చు చేయాలి. రంజాన్ తోఫా పథకాన్ని పునరుద్ధరించాలి. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా నిరుపేదలకు రుణాలు మంజూరు చేయాలి. పేద మైనారిటీలకు విదేశీవిద్య పథకాన్ని పునరుద్ధరించాలి.ప్రకాశంజిల్లా పరిధిలోని మదర్సాలు,దర్గాలు, మసీదుల మరమ్మతులకు నిధులు కేటాయించాలి. మౌజమ్‌లకు జీతభత్యాలు రూ.5వేల నుండి రూ.12వేలకు పెంచాలి.

**కఠిన చర్యలు తీసుకుంటాం**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చా క ముస్లిం మైనారిటీలపై వేధింపులు తీవ్ర మయ్యాయి.అబ్దుల్ సలాం కుటుంబం, మిస్బా వైసీపీ నేతల ఒత్తిళ్లకు ఆత్మహత్య చేసుకున్నారు. మసీదు ఆస్తుల పరిరక్షణ కు పోరాడిన ఇబ్రహీంను నర్సరావుపేట లో నరికి చంపారు.వేలకోట్ల వక్ఫ్ బోర్డు ఆస్తులను వైసీపీ నేతలు కబ్జా చేస్తున్నా రు. అధికారంలోకి వచ్చాక మైనారిటీల ఆస్తులను అన్యాక్రాంతం చేసినవారిపై ఉక్కుపాదం మోపుతాం. తొలి యేడాదిలోనే ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేసి పేద ముస్లింలకు ఆర్థిక చేయూతనం దిస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక గతంలో మైనారిటీసంక్షేమానికి అమలు చేసిన పథ కాలన్నీపునరుద్ధరిస్తాం. ముస్లింల ప్రార్థనా స్థలాలు, ఖబరిస్థాన్‌ల మరమ్మతులు, ప్ర హరీగోడల నిర్మాణానికి చర్యలు చేపద తాం. పేద మైనారిటీలకు విదేశీవిద్య పథకాన్ని అమలుచేస్తాం.





# ఇళ్ల స్థలాలు ఇప్పించాలి: న్యాయవాదులు

ఒంగోలు కోర్టు సెంటర్‌లో న్యాయ వాదులు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. న్యాయ వాదులకు అడ్వొకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కావాలి. జూని యర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేలు స్టైఫండ్ ఇవ్వాలి. అడ్వొకేట్స్‌కు రీజనబుల్ మార్కెట్ విలువ తో కూడిన ఇళ్ల స్థలాలు ఇప్పించాలి. ఒంగోలు నుండి అమరావతి హైకోర్టుకు నేరుగా వెళ్లేందుకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

**అన్ని చర్యలూ తీసుకుంటాం**

జగన్మోహన్‌రెడ్డి పాలనలో హైకోర్టు న్యాయ మూర్తులకే రక్షణ కరువైంది.తమకు వ్యతిరేకం గా తీర్పులిచ్చిన న్యాయమూర్తులపై వైసీపీ మూకలు సోషల్ మీడియా వేదికపై దాడికి దిగాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక న్యాయవాదులు, న్యాయమూర్తుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసు కుంటాం. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదు లకు ఇళ్లస్థలాలు కేటాయిస్తాం.

# బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలి: బ్రాహ్మణ సామాజికవర్గ ప్రజలు



ఒంగోలు లాయర్ పేట సాయిబాబా గుడివద్ద బ్రాహ్మణ సామాజికవర్గీయులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధ రించాలి. పురోహితులు, దేవాలయాలపై దాడులను అరికట్టేందుకు చర్యలు తీసు కోవాలి. పురోహితులు, అర్చకులకు బ్రాహ్మ ణ కార్పొరేషన్ ద్వారా వడ్డీలేని రుణాలు ఇవ్వాలి.ఆదిశంకరాచార్య జయంతిని రాష్ట్ర జాతీయ పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలి.మండల కేంద్రాల్లో ప్రభుత్వ స్థలం కేటాయించి, అందులో కళ్యాణమండపం, పూజలు, గ్రహశాంతులు జరిపే భవనం నిర్మించాలి. ఉచిత పూజలు జరిపించేం దుకు అవసరమైన నిధులు ఏర్పాటు చేయా లి. బ్రాహ్మణులకు, పురోహితులకు పెన్షన్ సదుపాయం ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ వేదపాఠశాలలు నిర్మించి అందులోని విద్యార్థులకు దేవస్థానాల్లో ఉద్యోగాలు వచ్చేలా చర్యలు చేపట్టాలి.

**మరింత బలోపేతం చేస్తాం**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్నివర్గాలను దారుణంగా మోసగిం చారు. దేశంలోనే మొదట 2014లో అధి కారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణ కార్పొ రేషన్ ఏర్పాటు చేసింది చంద్రబాబునాయు డు. గత టిడిపి ప్రభుత్వంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారావారి సంక్షేమానికి రూ.282కోట్లు ఖర్చుచేశాం. టిడిపి అధికా రంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణ కార్పొ రేషన్‌ని మరింతబలోపేతం చేస్తాం. బ్రాహ్మ ణ విద్యార్థుల ఉన్నత విద్యకు సహాయం చేస్తాం, విదేశీ విద్యపథకం తిరిగి ప్రారంభి స్తాం.అలయాలు, బ్రాహ్మణులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుం టాం. అపర కర్మలు నిర్వహించుకోవడం కోసం ప్రత్యేక భవనాలు నిర్మిస్తాం.

# పెన్షన్లు మంజూరు చేయాలి: విశ్వబ్రాహ్మణులు

ఒంగోలు మిరియాలపాలెం ట్రంకు రోడ్డులో విశ్వబ్రాహ్మణులు యువనేత లోకే ష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 50 సంవత్సరాలు నిండిన విశ్వబ్రాహ్మణుల కు పెన్షన్లు మంజూరు చేయాలి. జీఓ. 272 ప్రకారం తెచ్చి దొంగ బంగారం పేరుతో మాపై పోలీసులు దాడులు చేస్తున్నారు. ఎపీసీ ద్వారా పంచ వృత్తుల వారికి పని ప్రదేశాల కోసం స్థలాలు కేటాయించాలి. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం రోజున ప్రభుత్వ సెలవు ప్రకటించాలి.బ్యాంకుల ద్వారా విశ్వబ్రాహ్మ ణ స్వర్ణకారులు,కార్పెంటర్లకు సబ్సిడీ లోన్లు ఇప్పించాలి. ప్రకాశం జిల్లాలో విశ్వబ్రాహ్మ ణులకు వేద సంస్కృత పాఠశాల నిర్మాణా నికి నిధులు మంజూరుచేయాలి. విశ్వబ్రా హ్మణులకు 200 యూనిట్లు విద్యుత్ ఉచి తంగా ఇవ్వాలి.స్వర్ణకార, కార్పెంటర్‌లకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి.

**ఆర్థిక తోడ్పాటునందిస్తాం**

సైకోపాలనలో రాష్ట్రంలోని అన్నివర్గాల ను వేధింపులకు గురిచేస్తున్నారు.లక్షకోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన జగన్ న్యాయంగా వ్యాపారంచేసుకునే స్వర్ణకారులపై దాడుల కు పాల్పడటం దారుణం.టిడిపి అధికారం లోకి వచ్చాక విశ్వబ్రాహ్మణులపై దాడులు అరికడతాం. జీఓ 272ను సవరించి స్వర్ణ కారులపై వేధింపులునిరోధిస్తాం. స్వర్ణకారు లు, కార్పెంటర్లను కార్పొరేషన్ పరిధిలోకి తెచ్చి ఆర్థిక తోడ్పాటునందిస్తాం. విశ్వ బ్రా హ్మణుల వేదపాఠశాలకు నిధులు కేటాయిస్తాం.

## సీమలో కులం చూడలేదు...

# ప్రజల బాగు కోసమే కష్టపడ్డాం: చంద్రబాబు

- నదుల అనుసంధానంతో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- సొంత డబ్బా కోసం ప్రజల డబ్బు వృథా చేసిన జగన్

అమరావతి: రాయలసీమ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ కులం చూడలేదని, కేవలం ప్రజల కష్టాలు మాత్రమే చూసి సాగు నీటిప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయు డు చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమలోని అన్ని ప్రాజెక్టుల్ని నదుల అనుసంధానంలో భాగంగా పూర్తిచేసి, ప్రతి ఎకరాకు నీళ్లిస్తామన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో బుధవారం చంద్రబాబు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద రాయలసీమలో తీవ్ర నీటిఎద్దడి ఉంటుం దని, ఈ కారణంగానే సీమ నీటికష్టాలు తీర్చడానికి అప్పట్లో ఎన్టీ రామారావు తెలుగుగంగ ప్రాజెక్ట్ తీసుకొచ్చారన్నారు. కృష్ణా మిగులు జలాలను కరువు ప్రాంతా నికి అందించడం కోసం, పక్క రాష్ట్రాలకు చెందిన నలుగురు ముఖ్యమంత్రులను ఒప్పించారన్నారు. ఆ ప్రాజెక్ట్‌తో తమిళ నాడుకు కూడా తాగునీరు అందించారు. తెలుగుగంగ తర్వాత గాలేరునగరి, హంద్రీ నీవా ప్రాజెక్టులతో మొత్తం రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఎన్టీఆర్ ఆలోచించారన్నారు.

నేను వచ్చాక పట్టిసీమ నిర్మించి, కృష్ణా జలాలను సీమకు అందించాను. దేశమం తా ఆలోచిస్తున్న నదుల అనుసంధానం ప్రాజెక్ట్‌లో ఇదొక తొలిఅడుగు. నదుల అను సంధానం చేయగలిగితే రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వవచ్చని ఆలోచించి దాని కి అనుగుణంగా ఒక బ్లూ ప్రింట్ తయారు చేశాము.

గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి, పెన్నా నదులతో కలిపి మొత్తం రాష్ట్రంలో చిన్నవి పెద్దవి 69నదులు ఉన్నాయి. గోదా వరిపై నిర్మించిన పోలవరం ప్రాజెక్ట్ పూర్త యితే, ఆ నీటిని నేరుగా వివిధ మార్గాల్లో ఇచ్ఛాపురం వరకు అందించేలా ప్రణాళిక లు వేశాం. అదే ఉత్తరాంధ్ర సుజల స్రవం తి ప్రాజెక్ట్ అన్నారు. మరోపక్క పోలవరం కుడికాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీకి నీటిని తరలించి, శ్రీశైలంలోని కృష్ణా నీటిని రాయలసీమకు తరలించేలా ప్రణాళికలు తయారుచేశాం. ఇంకోపక్కన వైకుంఠ పురంలో ఒక బ్యారేజీ కట్టి, ప్రకాశం బ్యారేజీకి వచ్చే కృష్ణానీటిని అక్కడినుంచి పల్నాడు జిల్లా నకరికల్లులోని నాగార్జున సాగర్ కుడికాలువకు కలపాలని ఆలోచించాము. దీనికి సంబంధించిన పనులకు టెండర్లు కూడా పిలిచాము. అదే సమయంలో బొల్లాపల్లిలో రిజర్వాయర్ కట్టి, నల్ల మల అడవిలో 35కిలోమీటర్ల టన్నెల్ నిర్మిస్తే, గోదా వరి నీరు నేరుగా పెన్నానదికి వెళ్తుంది. అక్కడి నుంచి నేరుగా రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లకు కేంద్ర బిందువైన బనకచర్ల రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తే, అక్కడినుంచి కండలేరు,సోమశిల వరకు నీటిని పంప వచ్చు. ఈ మొత్తం ప్రణాళికతో నదుల అనుసంధానం మొత్తం పూర్తవుతుంది. ఈ విధమైన ఆలోచన, దూర దృష్టితో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ఆలోచిం చానని చంద్రబాబు వివరించారు.

మేము ఖర్చు చేసిన దాంట్లో మూడో వంతుకూడా జగన్ చేయలేదు టీడీపీ ప్రభుత్వం మొత్తం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి 2014-19 మధ్యకాలంలో రూ.68,293 కోట్లు ఖర్చుపెట్టిందని చంద్రబా బు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రూ.22,165 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టింది. మొత్తం బడ్జెట్లో టీడీపీ ప్రభు త్వం 9.63 శాతం నిధుల్ని సాగునీటి రంగానికి ఖర్చు పెడితే, ఈ ప్రభుత్వం 2.35శాతమే ఖర్చు పెట్టింది. ఆ నిధులు కూడా పనులు చేయడానికి కాదు.. కమీషన్లు ఇచ్చే కాంట్రాక్ట్ సంస్థలకు దోచిపెట్టారు. సాగునీటి ప్రాజె క్టుల ప్రాధాన్యత ఈ ముఖ్యమంత్రికి తెలి యదు. నాటకాలు ఆదారు. మొదటిసారి అసెంబ్లీలో మాట్లాడు తూ, గోదావరి నీటిని శ్రీశైలానికి తీసుకొస్తానని ప్రగ ల్భాలు పలి కారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఒప్పుకు న్నాడని గొప్పలు చెప్పారు. అప్పుడే చెప్పాను ఆ ఆలోచ నలు సాధ్యం కావని, తెలుగు గంగ అనుభవంతో ఏం చేయాలో అది చేయండని. కానీ వినిపించు కోలేద న్నారు. సీమ ప్రాజెక్టులపై ప్రస్తుత ప్రభుత్వం చేసిన ఖర్చు కంటే... సీఎం సొంత పత్రికకు ఇచ్చిన ప్రకటనల ఖర్చు, సలహాదారుల జీతాల మొత్తమే ఎక్కు వని చంద్రబాబు విమర్శించారు.

టీడీపీ ప్రభుత్వంలో సాగునీటి రంగానికి జరిగిన



కేటాయింపులు, వెచ్చించిన నిధుల వివరాలను చంద్ర బాబు తెలియచేశారు.

2014-15లో 3,017.5 కోట్లు కేటాయించి, 9,223.75 కోట్లు ఖర్చు చేశారు.

2015-16లో 4,500.79 కోట్లు కేటాయించి, 9,545.87 కోట్లు ఖర్చుచేశారు.

2016-17లో 7,205.82 కోట్లు కేటాయించి, 10,561.68కోట్లు ఖర్చుచేశారు.

2017-18లో 11,870 కోట్ల కేటాయించి, 12,100.28 కోట్లు ఖర్చుపెట్టారు.

2018-19లో 16,978 కోట్లు కేటాయించి, 14,4632.13 కోట్లు ఖర్చు పెట్టారు.

బడ్జెట్లో పెట్టింది రూ.43,572కోట్లు అయితే ఖర్చు పెట్టింది రూ.55,893.71 కోట్లు. అదీ తెలుగుదేశం ప్రభుత్వ చిత్తశుద్ధి. అదనంగా నీరు-ప్రగతి కార్యక్రమం కింద 12,400.23 కోట్లు ఖర్చు పెట్టాము. మొత్తంగా ఐదేళ్లలో సాగునీటిరంగానికి, నీటివనరుల పెంపునకు రూ.68,293.94 కోట్లు ఖర్చుపెట్టామని చంద్రబాబు వివరించారు.

జగన్‌రెడ్డి హయాంలో చేసిన కేటాయింపులు, పెట్టిన ఖర్చు

2019-20లో 13,139.05 కోట్లు కేటాయించి, 4,730 కోట్లు ఖర్చుపెట్టారు.

2020-21లో 11,805 కోట్లు కేటాయించి, 6,165 కోట్లు వెచ్చించారు.

2021-22లో 12,431 కోట్లు కేటాయిస్తే, 6,750 కోట్లు ఖర్చుపెట్టారు.

2022-23లో 11,482.37 కోట్లు కేటాయించి, 3,506 కోట్లు ఖర్చుపెట్టారు.

నాలుగేళ్లలో చచ్చీచెడీ నీరు-చెట్టు కింద రూ.1014 కోట్లు ఖర్చుపెట్టారు.

మొత్తం కలిపినా వైసీపీ ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.22,165కోట్లు మాత్రమే. టీడీపీ ప్రభుత్వం పెట్టిన రూ.68 వేల కోట్లు ఎక్కడ.. రూ.22వేల కోట్లు ఎక్కడ? ఇలా అరకొరగా ఖర్చుపెడితే ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తవుతాయని చంద్రబాబు ప్రశ్నించారు. మొత్తం సాగునీటి రంగానికి పెట్టిన ఖర్చుతో పాటు టీడీపీహయాంలో రాయలసీమలోని ప్రాజెక్టులకు ఎంత ఖర్చుపెట్టారో కూడా చంద్రబాబు వివరించారు.

రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికి టీడీపీ ప్రభు త్వం, వైసీపీ చేసిన ఖర్చు

రాయలసీమలోని నాలుగు జిల్లాలకు 2014-19 మధ్య కాలంలో రూ.8,291 కోట్లు ఖర్చుపెట్టాము.

నీరుప్రగతి కార్యక్రమం కింద రూ.4,150కోట్లు, మొత్తం కలిపి ఐదేళ్లలో రూ12,441కోట్లు ఖర్చు పెట్టాం.

వైసీపీ ప్రభుత్వం 2019-23 మధ్యన నాలుగేళ్లలో కేవలం రూ.2,011కోట్లు మాత్రమే ఖర్చుపెట్టింది. రాయలసీమకు ఇంతతక్కువ ఖర్చుపెట్టిన వారు సీమ ద్రోహులుకారా? సీమవాసుల నీటి కష్టాలు తీర్చాల్సిన బాధ్యత మీకు లేదా? రాయలసీమను రతనాల సీమను చేస్తామ న్న హామీని కొంతవరకు మేం అమలు చేశాం. టీడీపీ మరలా అధికారంలోకి వచ్చి ఉంటే, అన్ని ప్రాజె క్టులు పూర్తిచేసే వాళ్లమన్నారు. ప్రాజెక్టుల వారీగా పరి స్థితిని చంద్ర బాబు వివరించారు.

### తెలుగుగంగ..

రాయలసీమకు సాగునీటిని అందించే అతి ముఖ్య మైన తెలుగుగంగ ప్రాజెక్ట్‌నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం 2014-19లో రూ.504కోట్లు ఖర్చుపెడితే,వైసీపీ ప్రభు త్వం రూ.383 కోట్లు ఖర్చుపెట్టింది. ఈ నాలుగేళ్లలో అదనపు ఆయకట్టు పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మొత్తం ప్రాజెక్ట్ 2020నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇంతవరకు అతీగతీ లేదు.

### హంద్రీనీవా పరిస్థితి..

మొత్తం ఆయకట్టు 5,33,417 ఎకరాలు. టీడీపీ ప్రభుత్వంలో పెట్టిన ఖర్చు రూ.4,182 కోట్లు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం రూ.515కోట్లు. టీడీపీ హయాంలో ఫేజ్-1 కింద 84శాతం పనులు జరిగితే, ఫేజ్-2లో 75శాతం పను లు జరిగాయి. ఈ ప్రభుత్వం మొత్తం ప్రాజెక్ట్‌ని 2020జూన్ నాటికి పూర్తి చేస్తామని ప్రగల్భాలు పలికింది. ఇంతవరకు ఏమీ పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కర్నూలులోని పత్తికొండ, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీటిని తరలించవచ్చు. హంద్రీనీవా నుంచి పెన్నా అహోబిలం రిజర్వాయర్‌కు, మిడ్ పెన్నా రిజర్వాయర్‌కు, గండికోట, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజ ర్వాయర్, సర్వా యసాగర్, మల్లెమడుగు, చిత్తూరు వరకు నీటిని తరలించవచ్చు.

ఆదే హంద్రీనీవా నుంచి జీడిపల్లి రిజ ర్వాయర్‌కు, అక్కడినుంచి భైరవానితిప్ప, ఎగువ పెన్నా పేరూరు, అక్కడి నుంచి గొల్లపల్లి రిజర్వాయర్‌కు, మడకసిరకు తరలించవచ్చు. మడకసిర బ్రాంచ్‌కెనాల్ నుంచి పుంగ నూరు బ్రాంచ్‌కెనాల్, కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు నీటిని తరలించవచ్చు. మా ప్రభుత్వంలో గొల్లపల్లి రిజర్వాయ ర్‌కు నీటిని తరలించబట్టే,అక్కడ కియాపరిశ్రమ వచ్చిం ది. మారాల ప్రాజెక్ట్ పూర్తిచేసి, కుప్పం, రామకుప్పం వరకు నీటిని తరలించాము. గండికోట ప్రాజెక్ట్ కోసం భూసేకరణ చేసి, పులివెందులకు నీళ్లు ఇచ్చాం. ఈ ప్రభుత్వం కొద్దిపాటి పనులుకూడా చేయలేక పోయింది. హంద్రీనీవా మొత్తం పూర్తయితే, అనంతపురం, చిత్తూరు జిల్లాలు సస్య శ్యామలం అయ్యేవి. రెండు జిల్లాలకు నీటి వసతి పెరిగితే చెన్నై, బెంగుళూరు నుంచి పరిశ్రమలు వచ్చేవి.

### మడకశిర బ్రాంచ్ కెనాల్..

మడకశిర బ్రాంచ్ కెనాల్ కింద మొత్తం ఆయకట్టు 40వేల ఎకరాలు. టీడీపీ ప్రభు త్వం రూ.806 కోట్లు ఖర్చుపెట్టింది. వైసీపీ ప్రభుత్వం రూపాయి పెట్టలేదు. ప్రాజెక్ట్ నిర్వహణనే గాలికి వదిలేశారు.

### వేదవతి ప్రాజెక్ట్..

ఆయకట్టు విస్తీర్ణం: 80వేల ఎకరాలు. టీడీపీ హయాంలో రూ.1942 కోట్ల పను లకు టెండర్లు పిలిచాము. వైసీపీ ప్రభుత్వం వచ్చాక టీడీపీ హయాంలో జరిగిన పనులకు పైసాఇవ్వలేదు. వేదవతి ప్రాజెక్ట్ కరువు నివారణ ప్రాజెక్ట్. ఇది పూర్తయితే ఆలూరు పత్తికొండ నియోజకవర్గాలకునీళ్లు అందేవి.

### గాలేరు నగరి ఫేజ్-1, ఫేజ్ -2 ...

మొత్తం ఆయకట్టు 2,58,500ఎకరాలు,టీడీపీ ప్రభు త్వంలో రూ.1546కోట్లు ఖర్చుపెట్టాం. వైసీపీ ప్రభుత్వం రూ.443.43 కోట్లు ఖర్చుపెట్టింది. టీడీపీ హయాంలో ఫేజ్ -1లో 84 శాతం పనులు పూర్తయితే, ఫేజ్-2లో 2.26శాతం పూర్తిచేశాం.మిగిలిన పనుల్ని 2020 జూన్ నాటికి పూర్తిచేస్తామని ప్రగల్భాలు పలికిన వైసీపీ ప్రభు త్వం ఎక్కడి పనులు అక్కడే ఆపేసింది. గాలేరు నగరి ప్రాజెక్ట్ ద్వారా బనకచర్ల రెగ్యులేటర్‌కు, అక్కడినుంచి ఎస్.ఆర్.బీ.సీ రిజర్వాయర్ నుంచి గోరుకల్లు, అక్కడి నుంచి ఎస్.ఆర్.బీ.సీ బైపాస్ మీదుగా అవుకు రిజర్వా యర్‌కు, అక్కడ టన్నెల్ తవ్వి గండికోటకు నీటిని తర లించాము. అక్కడి నుంచి వామికుంట, సర్వారాయ సాగర్ వరకు వెళ్లి ఆగిపోయింది. ఈ పనులకోసం ఈ ప్రభుత్వం రూపాయి ఖర్చుపెట్టలేదు.

### ఎస్.ఆర్.బీ.సీ రిజర్వాయర్...

మొత్తం ఆయకట్టు 36,064 ఎకరాలు, టీడీపీ హయాంలో రూ.282కోట్లు ఖర్చుపెడితే, వైసీపీ వచ్చాక రూ.44కోట్లు వెచ్చించింది. టీడీపీ ప్రభుత్వంలో 93 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ ప్రభుత్వానికి 7శాతం పనులు చేయడానికి నాలుగేళ్లు సరిపోలేదు.

### గండికోట ఎత్తిపోతల పథకం..

మొత్తం ఆయకట్టు 20,750ఎకరాలు, టీడీపీ ప్రభు త్వం రూ.92కోట్లు ఖర్చుపెట్టి, 96శాతం పనులు పూర్తి చేసింది. వైసీపీ ప్రభుత్వం రూ.44కోట్లు ఖర్చుచేసింది. కానీ మిగిలిన 4శాతం పనులు నేటికీ పూర్తికాలేదు. పెట్టిన ఖర్చు అంతా కాంట్రాక్టర్లకే.

### ఏ.బీ.ఆర్. ఫేజ్ -2..

మొత్తం ఆయకట్టు 42,600 ఎకరాలు. టీడీపీ ప్రభుత్వం రూ.411కోట్లు ఖర్చుపెట్టి, 65 శాతం పనులు పూర్తిచేసింది. వైసీపీ ప్రభుత్వం 2020 జూన్ నాటికి మొత్తం పూర్తిచేస్తామని చెప్పింది. రూ.42కోట్లు ఖర్చుపెట్టినా, ఎక్కడా ఎలాంటి పనులు జరగలేదు.

### సోమశిల..

మొత్తం అయకట్టు 38,406 ఎకరాలు. టీడీపీ ప్రభుత్వం రూ.380కోట్లు ఖర్చుపెట్టి, 61 శాతం పనులు చేసింది. వైసీపీ ప్రభుత్వం రూ.253కోట్లు ఖర్చు పెట్టింది. మిగిలిన పనులు చేసి 2020 జూన్ నాటికి మొత్తం ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్నారు. కానీ ఇంతవరకు చెప్పింది జరగలేదు.

### సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్..

చిత్తూరు జిల్లాలోని చివరి ఆయకట్టు ప్రాంతాలకు నీరందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు ఇది. దీనికింద మొత్తం ఆయ కట్టు 13వేల ఎకరాలు. టీడీపీ ప్రభుత్వం లో రూ.134కోట్లు ఖర్చుపెట్టి, 70శాతం పనులు పూర్తి చేశాము. ఈ ప్రభుత్వం వచ్చాక రూ.18కోట్లు ఖర్చుపెట్టి, మిగిలిన పనుల్లో ఒక్కశాతం చేయలేదు.

### సోమశిల హై లెవల్ కెనాల్ ఫేజ్-1

మొత్తం ఆయకట్టు 46,453ఎకరాలు. టీడీపీ ప్రభుత్వంలో రూ.521కోట్లు ఖర్చు పెట్టాం. వీళ్లు వచ్చాక 78కోట్లు ఖర్చుపెట్టా రు. పనులేమీ జరగలేదు. గత ప్రభుత్వం లో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా ఆపేశారు. డబ్బులు అడిగి నవారిని కేసులతో వేధిస్తున్నారు.

### ముచ్చుమర్రి..

రాయలసీమకు తాగునీరు అందించడా నికి చేపట్టిన ప్రాజెక్ట్ ఇది. మొత్తం ఆయ కట్టు 90వేల ఎకరాలు. టీడీపీ ప్రభుత్వం రూ.549కోట్లు ఖర్చు పెట్టింది. వైసీపీ కేవ లం రూ.5కోట్లతో సరిపెట్టి, ప్రాజెక్ట్ నిర్వ హణను పూర్తిగా పక్కన పెట్టింది. చిన్న చిన్న మరమ్మతులు కూడా పట్టించుకోకుం డా నిధులు లేవని కుంటి సాకులు చెబుతోంది.

### రాజోలిబండ డైవర్షన్..

మొత్తం ఆయకట్టు 40వేల ఎకరాలు. టీడీపీ హయాంలో రూ.1986 కోట్లకు టెండర్లు పిలిచారు. వైసీపీ ప్రభుత్వం ఆ టెండర్లు రద్దుచేసింది. పనులు వదిలేసి కాంట్రాక్ట్ సంస్థ వెళ్లి పోయింది.

### సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్..

టీడీపీ ప్రభుత్వంలో రూ.37కోట్లు ఖర్చుపెట్టి, 67శాతం పనులు పూర్తిచేసి, మొత్తం ఆయకట్టులోని 2,300 ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.16కోట్లు ఖర్చుపెట్టింది. కానీ ఎలాంటి పనులు జరగలేదు. టీడీపీ హయాంలో మొదలైన కాలువల తవ్వకాన్ని కూడా పూర్తి చేయలేకపోయారు.

### హెచ్.ఎల్.సీ ఆధునికీకరణ..

మొత్తం ఆయకట్టు 62వేల ఎకరాలు. టీడీపీ ప్రభుత్వంలో రూ.270కోట్లు ఖర్చు పెడితే వైసీపీ పైసా ఖర్చుపెట్టలేదు. నాలు గేళ్లలో అంగుళం పనిపూర్తికాలేదు. తుంగ భద్ర నుంచి వచ్చే నీటికి కాలువలు లేకపో తే,వాటిని పూర్తిచేసి లైనింగ్ చేయించాము.

### భైరవాని తిప్ప పేరూరు ప్రాజెక్ట్..

మొత్తం అయకట్టు 23,500 ఎకరాలు. టీడీపీ హయాంలో రూ.1340కోట్లు కేటా యించి, భూసేకరణ పూర్తిచేసి రూ.200 కోట్లు ఖర్చుపెట్టాం.వైసీపీ ప్రభుత్వం వచ్చా క జరుగుతున్న పనులను ఆపేయించింది. గతంలో చేసిన పనుల్ని కూడా నాశనం చేసింది.ఇది పూర్తయితే అనంతపురం జిల్లా లోని రాయదుర్గం నియోజకవర్గానికి నీళ్లు అందుతా యని చంద్రబాబు వివరించారు.

# జగన్ రాయలసీమ ద్రోహి

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం రాయలసీమలోని 106 ప్రాజెక్టుల పనులు ఆపేసి, కాంట్రాక్ట్ సంస్థలకు బ్యాంక్ గ్యారంటీలు వెనక్కు ఇచ్చేశారు. సీమ ప్రాజెక్టుల పనులు ఆపేసిన జగన్ రాయలసీమ ద్రోహి కాక రక్షకుడు అవుతాడా అని చంద్రబాబు ప్రశ్నించారు. ఏ ప్రాజెక్టులు ప్రజలకు అవసరమో వాటిని పూర్తిచేయరు. తనకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లకు మాత్రం అవసరం లేకపోయినా పనులు అప్పగిస్తారు. గుండ్లకమ్మ ఏమైంది? పులిచింతల గేట్లు ఎందుకు కొట్టుకుపోయాయి? సుంకేశుల ప్రాజెక్ట్ పరిస్థితి ఏమిటన్నారు.

రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ చేయనంత ద్రోహం జగన్ రాయలసీమకు చేశారు

జగన్‌రెడ్డి ముమ్మాటికీ రాయలసీమ ద్రోహి అనడానికి ఆ ప్రాంతంలోని ప్రాజెక్టుల్లో గత నాలుగేళ్లలో జరిగిన పనులే నిదర్శనమని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏముఖ్యమంత్రి చేయనంత ద్రోహం, అన్యాయం జగన్ రాయలసీమకు చేశారు. జగన్ పోవాలి.. సీమలో సిరులు పండాలి.

అదే నిజం. ఒళ్లు చించుకొని నోటికొచ్చినట్టు మాట్లాడటం కాదు. సీమకు చేసిన అన్యాయంపై సమాధానం చెప్పండి. కరువు ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా చూడకుండా,కులాలు మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రాజేస్తున్నారు.యువగళం పాదయాత్రలో లోకేశ్ రాయల సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసేలా ఒక ప్రణాళిక ప్రకటించారు. అవకాశాల గని అయిన రాయలసీమను అభివృద్ధిచేస్తే రాష్ట్రంరూపురేఖలే మారి పోతాయి. గతంలో నీటికోసం తలెత్తిన సమస్యల్ని చాలావరకు పరిష్కరించాము. సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ఐదు కోట్ల ప్రజల తరుపున అడిగిన వాటికి బూతులు మాట్లాడకుండా సమాధానం చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. బాధ్యత కలిగిన ప్రభుత్వమైతే సమాధానం చెబుతుంది. స్పందించకపోతే అభివృద్ధి వ్యతిరేకమైన ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. జగన్ ప్రీక్లోజర్ చేసిన 102 ప్రాజెక్టుల టెండర్లను మరలా ఓపెన్ చేసి, అన్నీ పూర్తిచేస్తామన్నారు.






## సిగ్గుతో తలవంచుకొని క్షమాపణలు చెప్పాలి

రాష్ట్రంలో మొత్తం 64 ప్రాజెక్టులు ఉంటే, టీడీపీ ప్రభుత్వమే 24 పూర్తిచేసిందని చంద్రబాబు చెప్పారు. రాయలసీమకు ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా కీలకం. ఒకప్పుడు నీళ్లులేక, మేతలేక పశువుల్ని కాపాటానికి ప్రత్యేక క్యాంపులు పెట్టాము. అటువంటి పరిస్థితిని చాలా వరకు మార్చాము. టీడీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులకు 12,441 కోట్లు ఖర్చుపెడితే, వీళ్లు రూ. 2,011 కోట్లు ఖర్చుపెట్టారు. సీమకు ఇంత అన్యాయం చేసినందుకు సిగ్గుతో తలవంచుకొని రాయలసీమ వాసులకు, రైతాంగానికి, యువతకు క్షమాపణలు చెప్పాలి. చేతగాకపోతే దిగిపోవాలి తప్ప ఇలా ద్రోహం చేయడం సరికాదు. ఇప్పటికీ ప్రాంతం, కులం పేరు చెప్పుకొని బతికేవారు అక్కడున్నారు. రాయలసీమలో బతకాలని, భవిష్యత్ ఉంటుందని అక్కడి ప్రజలకు భరోసా కల్పించింది తెలుగుదేశం పార్టీనే. తెలుగుగంగను, పట్టిసీమను పూర్తి చేయకుండా అడ్డుకున్నారు. అవహేళన చేశారు. కానీ అవన్నీ లెక్కచేయకుండా తెలుగుదేశం ప్రజలకోసం అనుకున్నది చేసి చూపించిందన్నారు.

కర్నాటకలో ఎగువభద్ర, అల్మట్టి ఎత్తు పెంచితే, ఎల్.ఎల్.సీ, హెచ్.ఎల్.సీ, రాజోలిబండకు నీళ్లు రావు. ఆఖరికి కృష్ణానదికి కూడా నీళ్లు రావు. దానికి ప్రత్యామ్నాయంగా పోలవరం పూర్తిచేసి, ఆ నీటిని సీమకు తరలిస్తే, చాలావరకు సమస్యలు లేకుండా పోయేవి. రాష్ట్రంలో తుఫాన్లను నిరోధించలేము కానీ, కరువుని నివారించవచ్చు. దానికోసమే నదుల అనుసంధానం చేయడానికి ఉపక్రమించాను. ప్రాజెక్టుల పనులు వేగంగా జరగగానికి రాత్రిళ్లు అక్కడే ఉన్నాను. అధికారుల్లో బాధ్యత పెంచాను. ప్రాజెక్టుల్ని రద్దుచేసే అధికారం జగన్‌కు ఎవరిచ్చారని చంద్రబాబు ప్రశ్నించారు.

నేను ముఖ్యమంత్రి అయ్యాక ప్రాజెక్టుల్ని ప్రీక్లోజర్ చేయాలన్నారు. అలాచేయకుండా ఎక్కడికక్కడ పనులు జరిగేలా చేశాను. ప్రాజెక్టులు సందర్శించి, అవసరమైతే అక్కడే రాత్రిళ్లు ఉన్నాను. అవుకు, తోటపల్లి, మదనపల్లిలో రాత్రిళ్లు అక్కడే ఉన్నాను. అధికారుల్లో బాధ్యత తీసుకురావడానికి అలా పనిచేశాను. జగన్ ఇన్నేళ్లలో ఒక్క ప్రాజెక్ట్ వద్ద అయినా ఉండి పనుల్ని పర్యవేక్షించారా? 102 ప్రాజెక్టులు ప్రీక్లోజర్ చేసి, రద్దు చేయడానికి కారణం డబ్బులు పెట్టాల్సి వస్తుందనే. ప్రాజెక్టుల్ని రద్దుచేసే అధికారం జగన్‌కు ఎవరిచ్చారు? మరలా ఐదేళ్ల వరకు టెండర్లు పిలవకుండా, పనులు ఆపేస్తే చేసిన పనులు, ఖర్చుపెట్టిన సొమ్ము అంతా వృథాయేగా? మొన్నీ మధ్యకూడా రూ.1500 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారు. ముందుగా పనులు చేసినవారికి కాకుండా తనకు కమీషన్లు ఇచ్చేవారికి బిల్లులు చెల్లిస్తారా? దుబారా చేయడం, దోచుకోవడం, అడిగిన వారిపై ఎదురుదాడి చేయడం ఇదొక్కటే వీళ్లకు తెలిసింది. నిన్న వ్యవసాయంపై మాట్లాడాను.. నేడు సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడాను. ఒక్కదానికీ సమాధానం చెప్పరు. తేలుకుట్టిన దొంగల్లా ఉండిపోయారు. ఆధారాలు, జీవోలు అన్నీ ప్రజలముందు పెడతాను...చేతనైతే సమాధానం చెప్పండి.. వైసీపీ వాళ్లు అభివృద్ధి నిరోధకులు. రాష్ట్రాన్ని నాశనం చేశారు. ప్రజా చైతన్యంతో వైసీపీని భూస్థాపితం చేస్తాం. నేడు రాయలసీమ ప్రాజెక్టుల దుస్థితిని ప్రజల ముందు ఉంచాను. రేపు ఆంధ్రా ప్రాజెక్టులతో పాటు పోలవరం దుస్థితిని తెలియచేస్తాను. వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలపై ప్రజలందరూ ఆలోచించాలని చంద్రబాబు కోరారు.

---

## మోదీ ప్రభుత్వంపై
# అవిశ్వాస తీర్మానానికి అనుమతి

**అందరితో మాట్లాడి చర్చ తేదీ ఖరారు చేస్తానన్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా**

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృ త్వంలోని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొనబోతోంది. కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సమర్పించిన ఈ తీర్మానానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బుధవారం ఆమోదం తెలిపారు. దీనిపై చర్చకు తేదీని త్వరలోనే ఖరారు చేయబోతున్నారు. 26 పార్టీల కూటమి ఇండియా (ఐఎన్‌డీఐఏ)లో లేని పార్టీ బీఆర్ఎస్ కూడా అవి శ్వాస తీర్మానం నోటీసు ఇచ్చింది. ఈ సందర్భం గా ఓం బిర్లా మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ఇచ్చిన అవిశ్వాస తీర్మా నాన్ని అనుమతిస్తు న్నట్లు తెలిపారు. దీనిపై చర్చకోసం తగిన తేదీని నిర్ణయించేందుకు అన్ని పార్టీల నేతలతో చర్చిస్తానని చెప్పారు. దీనిపై చర్చించే తేదీని సభ్యులందరికీ తెలియజేస్తానన్నారు.

### 10 రోజుల్లోగా చర్చ

26 పార్టీల కూటమి ఇండియా తరపున కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ బుధవారం ఉదయం 9.20 గంటలకు మోదీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ కార్యాలయంలో సమర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు కూడా అవిశ్వాస తీర్మానాన్ని సమ ర్పించారు. ఏ రోజైనా ఉదయం 10 గంటల లోపు అవిశ్వాస తీర్మానాన్ని సమర్పిస్తే, దానిని అదే రోజు చేపట్టవలసి ఉంటుంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ తీర్మానాలను బుధవారం మధ్యాహ్నం 12 గం టలకు పరిశీలించి, అనుమతించారు. సాధారణం గా 10 రోజుల లోపునే చర్చ జరిగేలా తేదీని ఖరా రు చేస్తారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా అత్యధిక ఎంపీలు ఓటు వేస్తే, ప్రభుత్వం రాజీ నామా చేయవలసి ఉంటుంది.

### నిజమైన మోదీ జోస్యం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై బుధవారం ఒకేసారి రెండు అవిశ్వాస తీర్మానాలకు నోటీసులు ఇవ్వడం విశేష మైతే, 2019లో మోదీ చెప్పిన జోస్యమే నిజమైందని అధికార బీజేపీ తాజా పరిణామాలపై వ్యాఖ్యానించింది. దీంతో మోదీ ఐదేళ్ల క్రితం చేసిన వ్యాఖ్యల వీడియో ఒక్కసారిగా వైరల్ అవుతోంది.

అది 2019 ఫిబ్రవరి 7వ తేదీ. బడ్జెట్ సమా వేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ సందర్భంగా మోదీ మాట్లాడుతూ,విపక్ష పార్టీలు 2023లో మరో అవిశ్వాస తీర్మానాన్ని సిద్ధం చేసుకోవచ్చునని అన్నారు. ఏడాది క్రితమే విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని తమ ప్రభుత్వం ఓడించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. 2023లో మరోసారి అవిశ్వాస తీర్మానాన్ని తీసుకువచ్చే అవకాశం మీకు వస్తుంది. మీకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని మోదీ లోక్ సభలో అనగానే, అధికార సభ్యులు నవ్వులు చిందిస్తూ గట్టిగా బల్లలు చరిచారు. సేవాభావంతో పని చేస్తూ ఇద్దరు ఎంపీల నుంచి ఇప్పుడు ఈ స్థాయికి(అధికార హోదా) వచ్చామన్నారు.



### లోక్‌సభలో ఎవరి బలాబలాలు ఎలా ఉన్నాయి..?

లోక్‌సభలో సభ్యుల సంఖ్య 543కాగా, ప్రస్తుతం 537మంది ఉన్నారు. 6సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎవరి వైపు ఎవరు నిలిచే అవకాశం ఉందనేది చూస్తే..

### మోదీ సర్కార్‌కు మద్దతుగా 331 మంది..

నరేంద్ర మోదీ ప్రభుత్వానికి 331 మంది సభ్యుల (లోక్‌సభ స్పీకర్‌తో కలిపి) బలం ఉంది. అతిపెద్ద పార్టీగా బీజేపీకి సొంతంగా 301 సీట్లు ఉన్నాయి. కూటమి భాగస్వాములుగా మద్దతుగా నిలుస్తున్న పార్టీల్లో శివసేన (షిండే)-13, రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ (ఆర్ఎల్‌జేపీ)-5, అప్నా దళ్ సోనీలాల్ (ఏడీఎస్)-2, లోక్ జన్‌శక్తి పార్టీ(రామ్ విలాస్)-1, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్)-1, ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏజేఎస్‌యూ)-1, నేషనలిస్ట్ డెమొక్రటిక్ ప్రొగ్రసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ)-1, నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్)-1, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ)-1, సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కేఎం)-1, మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్)-1, ఇండిపెండెంట్లు (సుమలత, నవనీత్ కౌర్)-2 ఉన్నారు.

### మోదీ ప్రభుత్వానికి మద్దతుగా వైఎస్ఆర్‌సీపీ

ఎన్‌డీఏలో భాగస్వామిగా లేని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్ సీపీ) అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించింది. ఆ పార్టీకి 22 మంది ఎంపీల బలం ఉంది.

### విపక్ష కూటమి ఇండియా బలం 142...

కాగా, కొత్తగా 26 పార్టీలతో ఏర్పడిన విపక్ష కూటమి ఇండియాకు 142 మంది సభ్యుల బలం ఉంది. కాంగ్రెస్ కు 50 మంది ఎంపీలు ఉన్నారు. ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే)కు-24, తృణ మూల్ కాంగ్రెస్(టీఎంసీ)-23, జనతాదళ్ యూనైటెడ్ (జేడీయూ)-16, శివసేన (ఉద్ధవ్ బాలాసా హెబ్ థాకరే)-6, నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ (ఎన్‌సీపీ -శరద్ పవార్)-4, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)-3, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్)-3, జమ్మూ అండ్ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జేకేఎన్‌సీ)-3,కమ్యూనిస్ట్‌పార్టీ ఆఫ్ఇండియా (మా ర్క్సిస్ట్)-3,కమ్యూనిస్ట్ పార్టీ ఆప్ ఇండియా (సీపీఐ) -2, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)-1, జారా?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం)-1,రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్‌పీ)-1, విడుదలై చిరుతైగళ్ కట్చీ (వీసీకే)-1, కేరళ కాంగ్రెస్ (మణి)కి ఒక ఎంపీ ఉన్నారు.

కూటమిలో భాగస్వామ్యంలేని కేసీఆర్ సార థ్యంలోని భారత్ రాష్ట్ర సమితి విపక్షాల అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించింది. బీఆర్ఎస్‌కు లోక్‌సభలో 9మంది ఎంపీల బలం ఉంది.

### తటస్థంగా ఉండే వారిలో..

కాగా, ఎన్డీయే, ఇండియా కూటముల్లో ఎవరి వైపు ఉండాలనే విషయంపై ఇంకా తేల్చిచెప్పని (తటస్థ) పార్టీల్లో బిజూ జనతాదళ్ (బీజేడీ)కి 12 మంది ఎంపీల బలం ఉంది. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్‌పీ)-9, తెలుగుదేశం పార్టీ (టీడీపీ)-3, ఏఐఎంఐఎం-2, శిరోమణి అకాలీ దళ్ (సాద్) 2, జనతాదళ్-సెక్యులర్ (జేడీఎస్) -1, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ (ఆర్ఎల్‌పీ)-1, ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్)-1, శిరోమణి అకాలీదల్ (అమృత్‌సర్)-1, స్వతంత్ర అభ్యర్థి హీరా శరణ్య ఉన్నారు

# వివేకా హత్యకేసులో నిందితుల తరుపున సజ్జల వకాల్తా సిగ్గుచేటు

**- ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ఇంకా పూర్తికాలేదు**

**- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దంపతుల్ని విచారించాల్సి ఉంది**

**- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య**



**అమరావతి (చైతన్యరథం):** వివేకానందరెడ్డి హత్యకేసు విచారణ తీరుపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నిందితుల తరుపున వకాల్తా పుచ్చుకొని అడ్వకేట్‌లా మాట్లాడుతు న్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. ఈ కేసులో ఎవరినీ ఇకపై నిందితులుగా పెట్టకూడదన్నట్టు మాట్లాడ టానికి అసలు ఆయన ఎవరని, ఆయనకేమి సంబంధమని, కోర్టులను తప్పుపట్టేలా మాట్లా డటం ఏమిటని ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం రామయ్య విలేకరులతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు, వైఖరిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సలహాదారుగా ఉండి, ప్రజల సొమ్ము జీతంగా తీసుకుంటున్న సజ్జల, వివేకా హత్యకేసులో ఏ -8గా ఉన్న అవినాశ్ రెడ్డి తరుపున వకాల్తా పుచ్చుకోవడం ఎక్కడి న్యాయమన్నారు. వివేకా హత్యకేసు నుంచి వారిని సజ్జల ఎలా బయట పడేయగలరన్నారు. ఈ కేసులో ఇంకా దర్యాప్తు పూర్తి కాలేదని, విచారణ ఇంకా పెండింగ్‌లో ఉందని, పూర్తిస్థాయి ఛార్జ్ షీట్ ఇంకా వేయ లేదనే వాస్తవాన్ని సజ్జల సహా, ప్రభుత్వంలోని వారంతా తెలుసుకోవాలన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసులో వ్యవస్థల్ని మభ్యపెడుతున్నది, ప్రభావితం చేస్తున్నది నిందితులు, నిందితులు కాబోయేవారేననే విషయం విస్మరించిన సజ్జల అన్నీ తెలిసినవారిలా మైకు ముందుకొచ్చి రన్నారు. చేతిలో సొంత మీడియా ఉందని ఏది పడితే ప్రచారంచేస్తే, ప్రజలు నమ్మరన్నారు. ఈ కేసు విచారణను సీబీఐ సమర్ధవంతంగా చేయక పోతే, సదరు దర్యాప్తు సంస్థ ప్రజల్లో నవ్వుల పాలు కాదా అని రామయ్య అడిగారు. సీబీఐ ఎప్పుడూ తన ఉనికికి ప్రమాదం కలిగేలా వ్యవహరించబోదన్నారు. హత్య జరిగినప్పుడు ఘటనా స్థలంలో దొరికిన లేఖను సీబీఐ నిన్ హైడ్రిన్ టెస్ట్‌కు పంపి, రిపోర్ట్ కోసం ఎదురు చూస్తుంటే, సజ్జల అసలు ఆ లేఖను సీబీఐ పరిగ ణనలోకి తీసుకోలేదని ఎలా చెబుతారని రామయ్య ప్రశ్నించారు. ఆ లేఖ తాలూకా ఫలి తాలు రాకుండా అసలు విచారణ ఎలా పూర్తవు తుందన్నారు. అలానే సీబీఐ సీజ్ చేసిన సెల్ ఫోన్లు కేరళలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లోఉన్నాయని, వాటిలోని డేటా వివరాలు బయటకురావాల్సి ఉందన్నారు.

### సజ్జల వేచి చూడాలి

గూగుల్ టేకౌట్ పరిగణనలోకి తీసుకోవ డానికి వీల్లేదని సజ్జల ఏ ఆధారాలతో చెబుతార న్నారు? హూ కిల్డ్ బాబాయ్ ప్రశ్నకు జగన్మోహన్ రెడ్డి సమాధానం కోసం నేటికీ రాష్ట్రమంతా ఎదురుచూస్తుంటే, మీ సాక్షి మీడియాలో మీరు ఏమీ లేదని ఎలా నిర్ణయిస్తారన్నారు. ఈ కేసు విచారణలో సీబీఐ ఎలుకను పడుతుందో, ఏనుగు కుంభస్థలాన్ని కొడుతుందో సజ్జల వేచి చూడాలన్నారు. సీబీఐ దర్యాప్తు ఎలా ఉంటుందో సజ్జలకు అవగాహన లేనట్టుందన్న రామయ్య, ఈ కేసులో జగన్మోహన్ రెడ్డిని, అయన సతీమణి భారతిరెడ్డిని ప్రశ్నించకుండా కేసు విచారణ ముగియదన్నారు. అలానే అవినాశ్ రెడ్డిని ఇంకా లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. సీబీఐ విచారణ దారి తప్పదన్నారు. చనిపోయిన వివేకానందరెడ్డికి చెడ్డపేరు రాకూడదని అవినాశ్‌రెడ్డి, ఆయన కుటుంబం మూడేళ్లుగా ఇబ్బందుల్ని దిగమింగుతోందని సజ్జల అనడం దొంగే దొంగ అని అరిచినట్టుగా ఉందన్నారు. ఏమీ లేకపోతే సీబీఐ విచారణాధికారి రామ్‌సింగ్ ను ఎందుకు వెంటాడారో, అయనపై ఎందుకు తప్పుడు కేసులు పెట్టారో సజ్జల సమాధానం చెప్పాలన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి తానడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని రామయ్య డిమాండ్ చేశారు.

1. గతంలో వివేకా హత్యకేసు విచారణ సీబీఐకి అప్పగించాలని కోర్టులో పిటిషన్ వేసిన జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక ఆ పిటిషన్ ఎందుకు వెనక్కు తీసుకున్నారు.
2. హత్య జరిగిన రోజున తెల్లవారుజామున 5.30 నిమిషాలకు వచ్చిన ఫోన్‌కాల్‌పై జగన్ సమాధానం చెప్పాలి.
3. వివేకా హత్య కేసుపై, సీబీఐ దర్యాప్తుపై జగన్ ఎందుకు నోరు విప్పడంలేదు?

వివేకానందరెడ్డి హత్యకేసు ఇన్ని మలుపులు తిరగడానికి కారణం ముఖ్యమంత్రేనన్న రామయ్య, సీబీఐకి సహకరించవద్దని అయనే పోలీసులకు చెప్పారన్నారు. అడుగుడుగునా సీబీఐని ఇబ్బందిపెట్టారన్నారు. అవినాశ్ రెడ్డి తల్లి కర్నూల్లోని అసుపత్రిలో చేరితే, అ రోజు ఎంత డ్రామా ఆడారో, సీబీఐని ఎలా ముప్పుతిప్పలు పెట్టారో రాష్ట్రమంతా చూసిం దన్నారు. విచారణా సంస్థ ఎలా దర్యాప్తు చేయాలో నిందితులు శాసించడం ఏమిటన్నారు. డబ్బు, అధికారం ఉందని సీబీఐని ప్రలోభ పెట్టాలని చూసి చివరకు భంగపడ్డారన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తు సీబీఐకి ఒక ఛాలెంజ్ అని, ఎంతమంది దీనిలో జోక్యం చేసుకున్నా, అసలు నేరస్తుల్ని చట్టానికి పట్టించే వరకు సీబీఐ వెనకడుగు వేయకూడదని రామయ్య సూచించారు. సజ్జల రామకృష్ణారెడ్డి మీడియతో మాట్లాడినవన్నీ పచ్చి అబద్ధాలేనని, ప్రాసిక్యూషన్‌కు సపోర్ట్ చేయాల్సిన వ్యక్తి, నిందితుల బృందానికి మద్దతు ఇవ్వటం సిగ్గు చేటన్నారు. సజ్జలకు సలహాదారుగా కొనసాగే నైతిక అర్హతలేదని రామయ్య తేల్చిచెప్పారు. వివేకాహత్యపై రోజుకో కథ అల్లుతున్నవారే, తిరిగి సీబీఐని, మీడియాను తప్పు పట్టడంపై రామయ్య అభ్యంతరం వ్యక్తంచేశారు.

## కలుషితాహారం తిని 27మంది విద్యార్థినుర్థిలకు అస్వస్థతస్థ

**- ఆరుగురి పరిస్థితిస్థి విషమం**



**విజయనగరం(చైతన్యరథం):** విజయనగరం జిల్లా వంగర మండలం మద్దువలస బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తినడం వల్ల 27మంది విద్యార్థినుర్థి లు అస్వస్థతస్థకు గురయ్యారు. విరేచనాలు, వాంతులు కావడంతో మంగళవారం రాత్రి అస్వస్థతస్థకు గురయ్యారు. వంగర ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పాఠశాలకు చేరుకొని వైద్య సేవలు అందించారు. అరుగురు విద్యార్థినిర్థిల పరిస్థితిస్థి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు.

ప్రస్తుతం విద్యార్థులు కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. వంగర తహసీల్దార్ ఐజాక్, ఎంపీపీ సురేష్ ముఖర్జీ విద్యార్థుల పరిస్థితిస్థిని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత పాటించకపోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని తల్లిదండ్రులు అందోళన వ్యక్తం చేశారు.

జాగ్రత్తలుత్త తప్పనిసరి... అసలే వర్షాకాలం.. నీరు కలుషితమయ్యే అవకాశాలు ఈ సీజన్లో ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో పాఠశాలలు, హాస్టళ్లస్ట లోళ్ల పరిశుభ్రత తప్పనిసరి. ప్రత్యేకించి విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజన పాత్రలు, పదార్థాల విషయంలో జాగ్రత్తలుత్త తీసుకోవాలి. వంట సిబ్బంది, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతకు పెద్దపీద్దట వేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

# గుమ్మడి గింజపై టీడీపీ అధినేత చిత్రం

**- ప్రత్యేకంగా చిత్రీకరించిన ప్రముఖ ఎన్ ఆర్ ఐ సూక్ష్మ చిత్రకళాకారుడు**

**- శివనాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించిన చంద్రబాబు**



**అమరావతి/కువైట్ (చైతన్యరథం):** కువైట్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చిత్రకళ విభాగాధిపతిగా పని చేస్తున్న ప్రవాసాంధ్రుడు అవనిగడ్డ శివనాగేశ్వరరావు సూక్ష్మ చిత్రకళతో వివిధ రకాలు, వివిధ పరిమాణ ములలో ఉన్న గింజలపై పలు సూక్ష్మ చిత్రాలు గీస్తూ ప్రపంచ రికార్డును సాధించారు. ఈ నేపథ్యంలో ఇటీవల శివ నాగేశ్వరరావు శెలవులకే అంధ్రప్రదేశ్ వచ్చినపుడు టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రాన్ని గుమ్మడి గింజపై చిత్రీకరించారు. బుధవారం మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో అధినేత చంద్రబాబును దాన్ని బహుకరించారు. గుమ్మడి గింజపై తన చిత్రాన్ని చిత్రీకరించిన శివనాగేశ్వర రావును చంద్రబాబు ప్రశంసించారు. శివ నాగేశ్వరరావు 6 నెలల పాటు శ్రమించి కువైట్ రాజుల చిత్రాలను బీన్స్ గింజలపై చిత్రీకరించారు. అదే విధంగా పిస్తా పెంకుపై ఇందిరా గాంధీ, మన్మోహన్ సింగ్ చిత్రాలు, రాజ్మా గింజపై రవీంద్ర నాథ్ ఠాగోర్, గుమ్మడి గింజపై మహాత్మా గాంధీ చిత్రాలు చిత్రీకరించారు. బియ్యపు గింజపై తాజమహల్, కువైట్ టవర్స్ చిత్రాలు, శనగ పప్పు మీద ప్రకృతి దృశ్యాలు, పక్షులు చిత్రాలను, అతి చిన్నదైన ఆవాల గింజపై ఇండియా మరియు కువైట్ మ్యాపులను చిత్రీకరించారు. కువైట్‌లోని తెలుగు కళాసమితి వారి అహ్వానం మేరకు 2000 సంవత్సరంలో కువైట్ విచ్చేసిన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ విభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు పేరును బియ్యపు గింజపై వ్రాసి ఆయనకు బహుకరించారు. అలాగే కళాతపస్వి కే. విశ్వనాథ్, వాణి జయరాం ఇలా ఎందరో ప్రముఖులకు తను చిత్రీకరించిన చిత్రాలను బహుకరించి వారి ప్రశంసలు పొందారు. ఇటీవల విడుదలైన అర్. ఆర్. ఆర్ చిత్రం లోని నాటు నాటు



గీతం ప్రపంచం లోనే ప్రతిష్టాత్మకమైన అస్కార్ అవార్డును సాధించిన సందర్భంగా ఆ గీతంలోని ఎన్.టి.ఆర్, రామ్ చరణ్ డాన్స్ మూమెంట్‌ను, మధ్యలో ఆస్కార్ అవార్డ్‌ను బీన్స్ గింజపై చిత్రించి ఆర్. ఆర్. ఆర్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నత్తనడకన నడుస్తున్న ఓటర్ల జాబితా సవరణ

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఎమ్మెల్సీ అశోక్ బాబు లేఖ**

**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నత్తనడకన నడుస్తుందని అశోక్‌బాబు అరోపించారు. గుంటూరు, తిరుపతి, కడప, అనంతపురం జిల్లాలో పెద్ద సంఖ్యలో బూత్ లెవెల్ అఫీసర్ల గైర్హజరయ్యారన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లపై తగ్గు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి అశోక్ బాబు లేఖ రాశారు.

## సౌది బాధితులకు అండగా నిలిచిన టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు

**- ప్రయాణ ఏర్పాట్లు చేసిన గల్ఫ్ టీడీపీ నేత రాధాకృష్ణ**



సౌది / శ్రీకాకుళం (చైతన్యరథం): సౌది బాధితులకు టీడీపీ శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అండగా నిలిచారు. ఎన్నో ఆశలు... కోరికలతో పొట్ట చేతపట్టుకుని జీవనోపాధి కోసం సౌది అరేబియాలోని దమ్మామ్‌కు వెళ్లిన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంకు చెందిన పలువురు అభాగ్యులు అక్కడి దళారుల చేతుల్లో దగాపడ్డారు. ఆ దేశానికి చెందిన అయా కంపెనీల్లో, కాంట్రాక్టు సంస్థల్లో వెల్డర్ పనులు చేపట్టేందుకు గతేడాది శ్రీకాకుళం నుంచి వెళ్లారు. వీసా గడువు పూర్తియినప్పటికీ వారిని తిరిగి స్వదేశానికి (భారత్‌కు) వెళ్లకుండా అక్కడివారు అడ్డుకోవడంతో సిక్కోలు వాసులు సౌదిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తమ గోడును వెళ్లబుచ్చుతూ ఇటీవల వీడియోకాల్ ద్వారా శ్రీకాకుళంలోని తమ బంధువులకు సందేశాన్ని పంపించారు. ఈ విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులు టీడీపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకొచ్చి సాయం చేయాలని అభ్యర్థించారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రాధాకృష్ణతో మాట్లాడి వారికి అండగా ఉండి భారత్‌కు తిరిగి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు రామ్మోహన్ నాయుడు భారత రాయబార అధికారులతో మాట్లాడి తిరుగు ప్రయాణానికి కావాల్సిన ఏర్పాట్లు చేయించారు. దీనిపై బాధితులు స్పందిస్తూ దళారుల చేతుల్లో మోసపోయిన తమకు ఎంపీ రామ్మోహన్‌నాయుడు, గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రాధాకృష్ణ చేసిన మేలు మర్చిపోలేమని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఏపీలో టమాటాకు రికార్డ్ ధర..

**- మదనపల్లెలో కిలో ధర రూ.168**



మదనపల్లె (చైతన్యరథం): టమాటా ధరలు ఆకాశాన్ని తాకాయి. నెల రోజులుగా సామాన్యుడిని బెంబే లెత్తిస్తున్నాయి. ఈ ధరలు కాస్త తగ్గుతాయని అంచనా వేస్తే.. మళ్లీ మార్కెట్‌లో రేట్లు పెరుగుతున్నాయి. మదనపల్లెలో బుధవారం నాణ్యమైన టమాటా అత్యధికంగా కిలో రూ.168 పలికింది. మార్కెట్‌లో మంచి గ్రేడ్ రూ.140 నుంచి రూ.168 వరకు ధర పలుకుతుంది. మరో గ్రేడ్ కిలో రూ.116 నుంచి రూ.136 వరకు ఉంది. సగటున కిలో రూ.132 నుంచి రూ.156 వరకు ఉందంటున్నారు వ్యాపారులు. మంగళవారం మాత్రం కిలో టమాటా ధర రూ.140 ఉండగా.. ఒక్కరోజులోనే కేజీకి రూ. 28 పెరిగింది.

# రైతుల పొట్టలు కొట్టిన కాకాణి

**- చంద్రబాబుని విమర్శించే అర్హత ఆయనకు లేదు**

**- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ఆగ్రహం**

నెల్లూరు (చైతన్యరథం): వ్యవసాయమంటే తెలియని, రైతులపై అభిమానం లేని, రైతుల పొట్టలు కొట్టిన వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్థన్ రెడ్డి... టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబుని తప్పుపట్టడం సిగ్గుచేటని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో గతంలో వ్యవసాయ మంత్రిగా ఉన్న కన్నబాబు, ఇప్పుడున్న కాకాణి గోవర్థన్ రెడ్డి వరదల పాలైన రైతుల్ని ఎప్పుడైనా పలకరించారా అని బుధవారం నెల్లూరులో జరిగిన విలేకరుల సమావేశంలో సోమిరెడ్డి ప్రశ్నించారు. నాలుగేళ్ల జగన్ పాలనలో అకాలవర్షాలు, వరదలు, రెండేళ్ళు కరోనాతో రైతులు చితికిపోయిన విషయం కాకాణి మర్చిపోయారా అన్నారు. ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందంటే నారు పోసేటప్పుడు నీరు ఉండదు..వరి కోతల సమయంలో వరదలు వస్తాయి.. తడిచిన ధాన్యం కొనరు.. బ్రోకర్లను అడ్డం పెట్టి దోచుకోవడం.. నాలుగేళ్ల జగన్ పాలనలో రైతులు పదేళ్లు వెనక్కుపోయారన్నారు. వ్యవసాయ మంత్రిగా ఉన్న కాకాణి ధాన్యం కొనుగోళ్లపై ఏం సమాధానం చెబుతారు. తెలంగాణ ప్రభుత్వం 2021-22 లో కోటి 66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటే, రాష్ట్ర ప్రభుత్వం రెండు పంటలు కలిపి 70లక్షల మెట్రిక్ టన్నుల లోపు కొన్నారు. అక్కడ ధాన్యం కొన్న మూడోరోజునే రైతులకు డబ్బులేస్తున్నారు. ఇక్కడ 6 నెలలకు కూడా ఇవ్వడం లేదు. ఇవన్నీ తెలిసి కూడా వ్యవసాయశాఖ మంత్రి కాకాణి సిగ్గుండే మాట్లాడుతున్నారా అని సోమిరెడ్డి నిలదీశారు.

కేంద్రప్రభుత్వ పథకాలు మూసేశారు. టీడీపీ హయాంలో మైక్రో ఇరిగేషన్‌కు రూ.4వేల కోట్లు ఖర్చుపెట్టగా, సూక్ష్మపోషకాల పంపిణీ ఆపేసిన మీరు వ్యవసాయం గురించి మాట్లాడితే ఎలా అన్నారు. కరువు రావడం కాదు. ..దాన్ని తట్టుకొని రైతుల్ని ఆదుకునే సమర్థత ఉండాలి. పట్టిసీమ నిర్మించి, కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, అదే నీటిని రాయలసీమకు, పులివెందులకు తీసుకెళ్లిన సమర్థుడు చంద్రబాబు అని సోమిరెడ్డి అన్నారు. కరోనా సమయంలో ఎకరాకు 2బస్తాలు వసూలు చేసిన కాకాణి ఆ సొమ్ముతో ప్యాలెస్ కట్టుకున్నారు. ఇలాంటి దరిద్రపు మంత్రిని జనం ఎప్పుడూ చూడలేదు. కరువు సమయంలో హంద్రీ నీవా ద్వారా సీమలోని పంటల్ని చంద్రబాబు కాపాడారు. మా హయాంలో వ్యవసాయంలో 11శాతం వృద్ధి రేటు సాధించాము. మీరేం సాధించారో చెప్పాలన్నారు. మైక్రోఇరిగేషన్, యాంత్రీకరణలో టీడీపీ హయాంలో జాతీయస్థాయిలో తొలిస్థానంలో నిలిచాం. దిగుబడిలో కృషికర్మన్ అవార్డ్ సాధించాము. గిట్టుబాటు ధర లేదని పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో రైతులకు బోనస్‌లు ఇచ్చాము. మిర్చి, పసుపు, మామిడి కొన్నాము. ఎన్.డీ.ఆర్.ఎఫ్ నిబంధనలకన్నా అదనంగా రైతులకు సాయం అందించాము. 650 ఎకరాల్లో రూ.600 కోట్లతో అమెరికాకు చెందిన అయోవా యూనివర్శిటీ సహకారంతో కర్నూల్లో మెగాసీడ్ పార్క్ ఏర్పాటుకు మేం ఒప్పందం చేసుకుంటే, దాన్ని వైసీపీ ప్రభుత్వం ఆపేసిందని సోమిరెడ్డి విమర్శించారు. టీడీపీ హయాంలో రైతురథాల పంపిణీ అంతా లంచాలమయం అంటున్న కాకాణి.. మరి మీ ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్, వైసీపీ నేత, మీ బాగోతంపై ముఖ్యమంత్రికి రాసిన లేఖపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.



కరోనా సమయంలో జనాన్ని ముంచిన కాకాణికి మంత్రి అని చెప్పుకునే అర్హత, చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే మూడో స్థానంలో నిలిపారు. కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో నిలిపారు. జనాభా ప్రాతిపదికన అయితే రైతు ఆత్మహత్యల్లో ఏపీనే నెంబర్-1 అని సోమిరెడ్డి విమర్శించారు. రైతుల సగటు అప్పు జాతీయస్థాయిలో రూ.74,500లు ఉంటే, ఏపీలో మాత్రం దాన్ని రూ.2,45,000లకు చేర్చారు. ఇవీ మీరు సాధించిన ఘనతలు. చంద్రబాబు వ్యవసాయ రంగానికి చేసిన కృషి అనిర్వచనీయం. రైతులకు 24గంటలు విద్యుత్ అందించిన చంద్రబాబు, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని స్పష్టం చేశారు. మీరు మాత్రం మీటర్లు పెట్టడానికి సిద్ధమయ్యారు. ఆర్.డీ.ఎస్.ఎస్ స్కీమ్ కింద కేంద్రం ఒక్కో స్మార్ట్ మీటర్‌కు రూ. 1500 ఇస్తుంటే, మీరు దాని ధరను రూ.36,950గా నిర్ణయించారు.

రైతులపై రూ.36వేల కోట్ల భారం మోపుతున్నారు. రూ.75వేల కోట్లు డిస్కంలకు బాకీ పెట్టారు. ఇవన్నీ వ్యవసాయ రంగంలో వైసీపీ ప్రభుత్వం సాధించిన ఘనతలేనని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు.

## విశాఖను వైసీపీ నాయకులు ఏం చేద్దాం అనుకుంటున్నారో చెప్పాలి

**- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టీడీపీ నేత పల్లా శ్రీనివాసరావు -**



వైజాగ్ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం హౌసింగ్ స్కీమ్‌ను నిర్లక్ష్యం చేసిందని విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సీఎం జగన్‌కు అవగాహన లేకపోవడం వల్ల పేదవారు సొంతింటి కళ నెరవేర్చలేక పోయారని అన్నారు. టీడీపీ హయాంలో సుమారు 12 లక్షల 56 వేలు ఇల్లు మంజూరు చేశామని, సీఎం జగన్ ఉత్తరాంధ్రాను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. నగరానికి 25 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఇల్లు కేటాయిస్తున్నారు. టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. టీడీపీ హయాంలో టిడ్కో ఇల్లు నిర్మాణం చేస్తే వాటికి రంగులు వేసి మేమే నిర్మాణం చేశామని వైసీపీ ప్రభుత్వం చెప్పుకుంటుందని, లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు ఇవ్వకుండా సెంటు భూమి ఇచ్చి టిడ్కో ఇల్లును 10 లక్షలకు అమ్ముకున్నారని మండిపడ్డారు. సిరిపురం జంక్షన్‌లో రహదారిపై పార్కు తయారు చేయడం దారుణమని, దీని వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. జీవీఎంసీ వెంటనే సిరిపురం దగ్గర ఏర్పాటు చేసిన పార్కును తొలగించాలని, అసలు విశాఖను వైసీపీ నాయకులు ఏం చేద్దాం అనుకుంటున్నారో చెప్పాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశార. సిస్టంను దుర్వినియోగం చేయడంలో సీఎం జగన్ దిట్ట అని, విశాఖలో వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలపై త్వరలో ఒక ఛార్జ్‌షీట్‌ను తయారు చేస్తామన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద స్కాం టీడీఆర్‌లలో జరుగుతుందని, త్వరలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రోడ్డుపైకి రావడం ఖాయమన్నారు.

## రోడ్డుపై గుంతలో చేపలు పడుతూ.. టీడీపీ వినూత్న నిరసన



కృష్ణా (చైతన్యరథం): కృష్ణా జిల్లాలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలతో రహదారులు దర్శనమిస్తున్నాయి. అలాంటి రహదారులపై ప్రయాణమంటేనే ప్రజలు భయపడిపోతున్నారు. చిన్నపాటి వర్షాలు పడినా రోడ్లు చెరువుల్లా మారిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనివల్ల అయా మార్గంలో ప్రయాణించేటప్పుడు గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియక తరచూ.. ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అవనిగడ్డ మండలం అశ్వరాపాలెం ప్రాంతంలో రోడ్లపై ఉన్న భారీ గుంతల్లో వరద చేరింది. దీంతో రహదారి నిర్మాణం చేపట్టాలని టీడీపీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. రహదారి గుంతల్లో వలలతో చేపలు పడుతూ తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# జగన్ మామయ్యా... మా కష్టాలు చూడయ్యా?

**పాఠశాల విద్యార్థుల ఆవేదన**

ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులు వర్షానికి జలమయం అయ్యాయి. తరగతి గదులు చిన్నపాటి చెరువును తలపించాయి. క్లాస్ రూమ్‌పై ఉన్న రేకులు పగిలిపోవడంతో గదినిండా వర్షం కురిసి.. నీళ్లు చేరాయి. చిన్నారులు తడవకుండా గొడుగులు వేసుకొని కూర్చో వలసిన పరిస్థితి ఏర్పడింది. వాన నీటిలో పాములు, జెర్రులు వస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరగతి గదులు నిర్మిం చాలని పిల్లలుల్ల వేడుకుంటున్నారు. తరగది గదుల్లోకి వర్షపు



నీరు చేరడంతో విద్యార్థులే నీటిని బయటకు చిమ్ముతున్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించ లేదు. నాడు-నేడు ద్వారా సుమారు 66 లక్షల రూపాయలతో పనులు చేసినప్పటికీ ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చేస్తున్నామని నాలుగు సంవత్సరాలుగా ఊదరగొడుతున్న జగన్ మామయ్యకు ఈ తరగతి గది ఎందుకు కనిపించలేదో అర్థం కావడం లేదని పిల్లలుల్ల వాపోతున్నారు.

# మీ జేబు సంస్థ సిఐడిలా, సీబీఐ కూడా వ్యవహరించాలా?

అత్యున్నత కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ కూడా తమ జేబు సంస్థ సిఐడీ లాఎవరి పై అక్రమ కేసు పెట్టమంటే వారి పై అక్రమ కేసులు పెట్టడం,ఎవరిని అరెస్టు చెయ్యమంటే వారిని అరెస్టు చేసిన విధంగా సీబీఐ వ్యహరించ లేదని భాధ పడుతూ సీబీఐ పై నిందలు వేస్తూ,దర్యాప్తును తప్పు పడుతూ, అక్కసు వెళ్లగక్కుతున్నారా? సీబీఐ కూడా సిఐడి లా వ్యవహరించి ఉంటే సీబీఐ దర్యాప్తు ను సమర్థించే వారా సజ్జల గారు? మీరు ఏ తప్పు చేసినా ప్రతి పక్షాలు, మీడియా మీకు అనుకూలంగా వ్యవహరించాలి. దర్యాప్తు సంస్థలు,న్యాయ వ్యవస్థ అన్ని మీకు నచ్చిన విధంగా విచారణ చేసి మీకు అనుకూలంగా తీర్పులు ఇస్తే మంచిగా దర్యాప్తు చేసినట్లు. మీకు వ్యతిరేకంగా వాస్తవాలు వెల్లడిస్తే చెత్త దర్యాప్తునా సజ్జల గారు? వివేకానందరెడ్డి హత్య విషయంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి పాత్ర బహిరంగ రహస్యమే,అయినా వివేకా హత్యతో అవినాష్ రెడ్డికి ఏ సంబంధం లేదని బుకాయిస్తూ సీబీఐ దర్యాప్తులో వెల్లడైన విషయాలపై దుష్పట్లు కప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఆనాడు వేల కోట్ల ప్రజాధనం దోపిడీ కేసు లో విచారణ ఎదుర్కొంటు కూడా నయా పైసా ఎరుగమని నానా యాగీ చేసిన చరిత్ర వారిది, వివేకా హత్య విషయంలో కూడా మాకు సంబంధం లేదని బుకాయించడంలో, సీబీఐ దర్యాప్తును తప్పు పట్టడంలో ఆశ్చర్యం ఏముంది? అన్ని వేళ్లూ ఎంపీ అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి వైపే చూపిస్తున్నాయంటూ కీలక సాక్షుల వాంగ్మూలాలతో ఆంధ్రజ్యోతిలో కథనం రావడంతో సకల శాఖా మంత్రి సజ్జల రంగంలోకి దిగి మీడియాతో మాట్లాడుతూ వారి సొంతమైన అలవాటైన అబద్ధాలతో సీబీఐ దర్యాప్తుపై నిందలు వేస్తూ అవినాశ్ రెడ్డిని వెనకేసుకొచ్చారు. సీబీఐ చెబుతున్నవి కట్టు కథలని, దర్యాప్తు కుట్ర పూరితంగా జగన్‌ను ఇరికించేలా సీబీఐ దర్యాప్తు సాగుతోంది అన్నారు.వివేకా చుట్టూ ఉన్న వారు ఈ హత్య చేసి ఉండొచ్చుఅనేదే మా అనుమానం అని, ఆ అంశాలను మేం పదే పదే లేవనెత్తుతున్నా సీబీఐ వాటిని పట్టించుకోకుండా బుల్ డోజ్ చేసుకుంటూ పోతుందని సజ్జల సీబీఐపై చిందులు వేశారు. విపరీతమైన వైరుధ్యాలతో చెత్తగా దర్యాప్తు చేస్తుందనేందుకు వివేకా కేసు ఒక ఉదాహరణ అన్నారు.వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి సంభందం లేకపోతె కోర్టులో వాదనలు వినిపించుకోని తమ నిర్దోషిత్వం నిరూపించుకోవాలి. అంతే తప్ప సీబీఐ దర్యాప్తును తప్పు పట్టడం ఏమిటి. సీబీఐ దర్యాప్తు పై మీకు నమ్మకం లేకపోతె సీబీఐ దర్యాప్తు కావాలని మొదట ఎందుకు నానా యాగీ చేశారు.ఈ హత్యతో జగన్‌కు ఏ సంభందం లేదని ప్రజలను మభ్యపెట్టడానికే సీబీఐ దర్యాప్తును తప్పు పడుతున్నారని అర్థం అవుతుంది. వివేకా హత్య జరిగినప్పుడు అప్పుటి ముఖ్యమంత్రి చంద్రబాబు పాత్ర ఉందని సొంత మీడియాలోతప్పుడు కధనాలు రాసి చంద్రబాబు వ్యక్తిత్వహననానికి పాల్పడిన పెద్దమనుషులు.ఈ రోజు జగన్ రెడ్డి కుటుంబ సభ్యుల క్యారెక్టర్ హననం చేసేలా విష ప్రచారం చేస్తున్నారు అనడం విడ్డురంగా వుంది. అప్పుడు వివేకా హత్యను చంద్రబాబుకు చుట్టి రాజకీయ ప్రయోజనం పొందిన జగన్ అండ్ కో ఇప్పుడు సునీత దంపతులను దోషులుగా చిత్రించి, వివేకా హత్యతో తమకు సంభందం లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. సీబీఐ మీరు చెప్పిన కోణంలోనే కాదు,అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేసి వందలమందిని ప్రశ్నించి వాంగ్మూలాలు నమోదు చేసి,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సేకరించిన ఆధారాలతోనే అవినాష్ రెడ్డే కుట్ర దారుడుగా తేలిందని సీబీఐ వెల్లడించింది.వివేకా కేసు దర్యాప్తు సందర్భంగా సీబీఐ వందలమంది సాక్షులను ప్రశ్నించడమే కాదు, గతంలో ఎన్నడూ వినని అధునాతన టెక్నాలజీని కూడా ఉపయోగించింది. గూగుల్ టేకౌట్ ద్వారా జీపీఎస్ లొకేషన్, గూగుల్ మీట్ ఇతర ఆన్‌లైన్ యాక్టివిటీని గుర్తించింది.నిందితులు ఏ సమయంలో ఎక్కడున్నారో జీపీఎస్ ద్వారా 99శాతం పక్కాగా పసిగట్టింది. వివేకాతో బలవంతంగా రాయించిన లేఖపై వేలిముద్రలు గుర్తించేందుకు ప్రయత్నం చేస్తుంది. అట్లాగే వివేకా రెండో పెళ్లి, ఆస్తుల వివాదం నేపథ్యంలో కుమార్తె, అల్లుడే ఆయనను చంపించి ఉంటారని సజ్జల, అవినాశ్ రెడ్డి ఆరోపణ.కానీ ఆ కోణంలోనూ వివేకా రెండో భార్యను కూడా సీబీఐ అధికారులు దర్యాప్తు చేశామని, కానీ వివేకా కుమార్తె సునీతారెడ్డి, అల్లుడు రాజశేఖర్ రెడ్డి పాత్రపై ఎలాంటి అనుమానాలూ లేవని, ఎటువంటి అధారాలు లభించలేదని సీబీఐ తాజాగా దాఖలు చేసిన అనుబంధ చార్జిషీటులో స్పష్టం చేసింది.ఒక వేళ సునీత భర్త హత్య చేసి ఉంటే వారే ఈ హత్య పై నిష్పక్ష పాత దర్యాప్తు కోసం ఎందుకు పోరాటం చేస్తారు? సునీతా,నర్రెడ్డి రాజశేఖర రెడ్డి వివేకాను చంపినట్లు మీ వద్ద ఆధారాలు ఉంటే నాలుగేళ్లుగా మీరు అధికారంలోవుండి సునీత భర్తను ఎందుకు అరెస్టు చెయ్యలేదు? వివేకా హత్య పై సీబీఐ దర్యాప్తును వ్యతిరేకిస్తూ జగన్ ప్రభుత్వం కోర్టులో అఫిడవిట్ వేసినప్పుడే ఈ హత్యకేసులో జగన్ కుటుంభం సభ్యుల ప్రమేయం ఉందని ప్రజలకి అర్థం అయింది. అబద్దాలతో,కేంద్ర ప్రభుత్వ పెద్దల ఆస్సీసులతో బయట పడాలని చూస్తున్నారు. నిజం నిప్పులాంటింది. ప్రజలను ఎల్లకాలం మోసం చెయ్యడం సాధ్యం కాదు. ప్రతి పక్షంలో ఉండగా వివేకా హత్య పై సీబీఐ విచారణ కోరిన జగన్ అండ్ కో నేడు సిబిఐ విచారణ చేసి వాస్తవాలు వెల్లడిస్తూ అనుబంధ చార్జి షీటు వేస్తే నిబంధనలకు విరుద్ధంగా స్వయంగా విచారణ జరిపారని ఆరోపణలు చేస్తున్నారు. అనాడు గ్యాగ్ ఆర్డర్ తేవడం నుంచి నేడు సీబీఐ విచారణ వద్దనడం,నేడు సీబీఐ విచారణ తప్పుపట్టడం వరకు వివేకా హత్యకేసులో అన్ని అనుమానాలే. వివేకా సొంత ఇంట్లో హత్య చెయ్యబడితే మీకు సంభందం లేకపోతె ఎవరు హత్య చేశారో తెలుసుకోకుండా సాక్ష్యాలు ఎందుకు తారుమారు చేయాల్సి వచ్చింది? గొడ్డలి పోటు అని తెలిసినా గుండె పోటుగా ఎందుకు చిత్రించారు? నాటి ప్రతిపక్షనాయకుడిగా వివేకా హత్య విషయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పై ఆరోపణలు చేసిన పెద్దమనుషులు,నేడు సీబీఐ దర్యాప్తులో వెల్లడైన వాస్తవాలను ఎందుకు బుకాయిస్తున్నారు? వివేకా హత్య కేసులో ముద్దాయిలుగా వున్నవారే బాధితుల పై బండలు వేస్తూ సీబీఐ దర్యాప్తు దారుణం అనడం సిగ్గుచేటు. ప్రతిపక్షంలో ఉండగా బాబాయి హత్యపై సీబీఐ విచారణ కోరాలని గగ్గోలు పెట్టిన జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సీబీఐ దర్యాప్తు విషయంలో వాస్తవాలు బయటికి వస్తాయనే యూటర్న్ తీసుకున్నారా? గొడ్డలి పోటును గుండె పోటుగా డ్రామా ఆడిన వారు ఇంకెన్ని డ్రామాలు అయినా ఆడగలరు. అబద్ధాలతో మీకు మీరు పవిత్రులుగా చెప్పుకొన్నమాత్రానా మీరు పునీతులు అవుతారా? విచారణలో మీకు అనుకులంగా చార్జి షీటు వేస్తే దర్యాప్తు నిష్పక్ష పాతంగా జరిగినట్లు, విచారణలో సీబీఐ మీకు వ్యతిరేఖంగా చార్జి షీటు వేస్తే దర్యాప్తు నిష్పక్ష పాతంగా జరగనట్లా?వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి పాత్ర పై బలమైన అధారాలున్నందునే అవినాశ్‌రెడ్డి ఏ-8 తోపాటు ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డి ఏ-7ని, ఆయన సన్నిహితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి ఏ-6 ని నిందితులుగా చేర్చుతూ సీబీఐ అనుబంధ చార్జిషీటు వెసిన వాస్తవాన్ని మరుగు పరచి సీబీఐ దర్యాప్తు ని చెత్త దర్యాప్తు గావర్ణించి ప్రజల్ని తప్పుదారి పట్టించాలని చూస్తున్నారు. ఏది ఏమైనా సీబీఐ కూడా తమ జేబు సంస్థ సిబిడిలా వ్యవహరించలేదని సకల శాఖా మంత్రి సజ్జల భాద పడుతూ సీబీఐ దర్యాప్తును వక్రీకరిస్తున్నారు.

## రైళ్లలో జర్నలిస్టుల రాయితీపై లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపీ గల్లా



ఢిల్లీ (చైతన్యరథం): రైళ్లలో జర్నలిస్టుల రాయితీ అంశంపై లోక్‌సభలో టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ ప్రస్తావించారు. కోవిడ్-19 సమయంలో రద్దు చేసిన రాయితీని పునరుద్ధరించాలని ప్రధాని నరేంద్ర మోదీకి ఎంపీ విజ్ఞప్తి చేశారు. బుధవారం లోక్‌సభలో రూల్ 377 కింద స్పెషల్ మెన్షన్ ద్వారా ఈ అంశాన్ని ఎంపీ గల్లా జయదేవ్ ప్రస్తావించారు. జర్నలిస్టులు వృత్తిరీత్యా విస్తృతంగా ప్రయాణాలు చేస్తుంటారని తెలిపారు. జర్నలిస్టులకు కోవిడ్-19 ముందు వరకు రాయితీ ఇచ్చిందని.. కోవిడ్-19 తర్వాత మిగతా అన్ని రాయితీలను పునరుద్ధరించినప్పటికీ జర్నలిస్టు రాయితీలను పునరుద్ధరించలేదని అన్నారు. రాయితీల ద్వారా రైల్వేకు ఏటా రూ.50 వేల కోట్ల భారం పడుతోందని తెలుసన్నారు. అయినప్పటికీ జర్నలిస్టులకు రాయితీలు లేకపోవడం వల్ల వారిపై అదనపు భారం పడుతోందని చెప్పారు. కోవిడ్ ముందు కాలంలో ఉన్న తరహాలో రాయితీలు పునరుద్ధరించాలని ప్రధానిని కోరుతున్నట్లు స్పెషల్ మెన్షన్‌లో ఎంపీ గల్లా జయదేవ్ పేర్కొన్నారు.

## 2024 ఎన్నికల్లో పులివెందుల్లో పార్టీ జెండా ఎగురవేయాలి

### - శ్రేణులకు టీడీపీ నేతల సూచన -



**పులివెందుల (చైతన్యరథం):** 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, నియోజకవర్గంలో ఓటర్ వెరిఫికేషన్, నూతన ఓటరు నమోదు కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలని టీడీపీ శ్రేణులకు పులివెందుల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా బుధవారం పులివెందుల నియోజకవర్గ మున్సిపల్ పరిధిలోని మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి నివాసంలో మండల కన్వీనర్లకు, క్లస్టర్ ఇంచార్జ్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు గోరంట్ల బుగ్గయ్యచౌదరి పాల్గొని తన సందేశాన్ని అందజేశారు. ఎన్నికల సంఘం అదేశాల మేరకు ఓటర్ జాబితా సవరణలో వాలంటీర్లు పాల్గొంటే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ పిలుపు మేరకు చేపట్టే కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన బుచ్చయ్య... టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. జగన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

### - మాజీ మంత్రి కోండ్రు మురళీ



రాజాం (చైతన్యరథం): మహిళా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని, టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథయాత్ర, మహాశక్తి చైతన్య సదస్సు కార్యక్రమాలను మాజీమంత్రి కొండ్రు మురళీ ఆధ్వర్యంలో బుధవారం గురావాం గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా కొండ్రు మాట్లాడుతూ... టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే పథకాల వివరాలను ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకు శ్రేణులు ఇంటింటికి ప్రచారం నిర్వహించాలన్నారు. మహిళా సంక్షేమం కోసం టీడీపీ కట్టుబడి ఉందని, వైసీపీ పాలనలో మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్రం అరాచకశక్తులకు అడ్డాగా మారిందని, మహిళల భద్రత నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. దిశ బిల్లు, దిశ పోలీసు స్టేషన్లు, దిశ వాహనాలు, దిశ యాప్‌లు అంటూ ప్రచార్భాటం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం... ఈ నాలుగేళ్లలో అన్యాయానికి గురైన ఏ ఒక్క మహిళకు అయినా న్యాయం చేశారా? అని ప్రశ్నించారు. దిశ బిల్లు నేటికి చట్ట రూపం దాల్చలేదంటే ప్రభుత్వ చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. దిశా బిల్లు చట్టరూపం దాల్చకుండానే దిశ చట్టం తీసుకొచ్చామని చంకలు గుద్దుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు విడుదల చేసి ఆరు పథకాలైన మహాశక్తి, యువగళం నిధి, అన్నదాతకు ఆర్థిక సాయం, ఇంటింటికి కుళాయి, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్న అయన... మినీ మ్యానిఫెస్టో చూసి వైసీపీ నేతల గుండేల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. రాష్ట్రానికి మళ్ళీ మంచిరోజులు రావాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమని, అప్పులు చేసి సంక్షేమం అమలు చేయడం కాదనే విషయాన్ని వైసీపీ నేతలు తెలుసుకోవాలన్నారు. సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తామని ప్రకటించి పేదల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధిని చాటుకుని బీసీలను ఆదుకోవాలన్నారు. మహిళా సంక్షేమం గురించి మాట్లాడే అర్హత సీఎం జగన్మోహన్‌రెడ్డికి లేదని, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న టీడీపీ మహిళా నేతలపై సామాజిక మాధ్యమాల్లో నీచంగా పోస్టులు పెట్టే నీచ సంస్కృతి వైసీపీకే చెల్లిందని కొండ్రు మురళీ మండిపడ్డారు.

## గిరిజనులను గాలికి వదిలేసిన జగన్‌రెడ్డి

**- టీడీపీ గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): గిరిజనులను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని, రాష్ట్రంలో రోజు రోజుకు దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేవారు. ఈ మేరకు బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును మేడా రామకృష్ణ కలిసి గిరిజనులపై జరుగుతున్న దాడుల వివరాలు అధినేతకు అందజేశారు. ప్రస్తుతం వైసీపీ పాలనలో ఎస్టీలు ఎదురుకుంటున్న సమస్యలు గురించి మాట్లాడటం జరిగిందని, వైసీపీ పాలనలో కార్పొరేషన్ చైర్మన్లు ఉత్సవ విగ్రహంలా మారారని మండిపడ్డారు. టీడీపీ ఐదు ఏళ్లలో ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా వేల కోట్లతో రుణలు, ఎస్టీ యువతకు ఉపాధి ఉద్యోగాలతో మెరుగైన భవిష్యత్తు కల్పించారన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో సాధించింది శూన్యమని, ఎన్నికలు ముందు అబద్దాల హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్... అనంతరం మాటతప్పి మడమ తిప్పారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గిరిజనుల సత్తా ఏంటో జగన్మోహన్ రెడ్డికి చూపిస్తామన్నారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): మంగళ గిరి రత్నాల చెరువులో గత మూడు రోజులుగా కురు స్తున్న వర్షాలకు ఇళ్ళలోకి నీరు చేరి అవస్థలు పడుతు న్న ప్రజలను సామాజిక మాధ్యమాల ద్వారా గుర్తించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించి వారికి అండగా నిలిచారు. నియోజక వర్గంలోని తెలుగుయువతచే నీటిలో మునిగిన ఇళ్ల వద్దకు నిత్యావసరాలు, పాలు, కూరగాయాలు పంపిణీ చేయించారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరిస్తానన్న భరోసాను నారా లోకేష్ కల్పిస్తున్నారు.

## అబ్దుల్ అజీజ్ త్వరగా కోలుకోవాలని దర్గాలో ప్రార్థనలు



నెల్లూరు (చైతన్యరథం): అబ్దుల్ అజీజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ టీడీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి హయాత్ బాబా ఆద్వర్యంలో బారాషహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌కు చెన్నై అపోలో అసుపత్రిలో కిడ్నీకి సంబందించిన సర్జరీ జరిగింది. ఆయన ఆరోగ్యం కుదుట పడాలని, త్వరితగతిన తిరిగి ప్రజా క్షేత్రంలోకి రావాలని ప్రజల పక్షాన పోరాడాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాజా నాయుడు, మన్నెం పెంచల్ నాయుడు, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, యశ్రబ్, ఇక్బాల్, ఉస్మాన్, జాఫర్ ఖాన్, అస్లాం, రసూల్, అనంద్, మునీర్, చెంచయ్య, సత్తార్, రమణయ్య నాయుడు, సుబ్బన్న, కృష్ణ, సుబ్బారాయుడు, కటారి వెంకట రమణ కుమార్, ప్రమీల, పద్మావతి, జాఫర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ దౌర్జన్యాలు, అక్రమ కేసులకు భయపడం

**- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీపై కేసును తీవ్రంగా ఖండించిన ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకుల దౌర్జన్యాలు, అక్రమ కేసులకు భయపడేవారెవరూ లేరని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొని నిలబడతారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులుపై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అవినీతి, దోపిడీపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజ వనరులను దోచుకోవడం, భూకబ్జాలు, కిడ్నాప్‌లు, సెటిల్‌మెంట్లు, బెదిరింపులతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు రెచ్చిపోతున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రోద్బలంతోనే పోలీసులు ఆంజనేయులుపై కేసు నమోదు చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

అధికార పార్టీ వైసీపీకి తొత్తులా కొంతమంది పోలీసుల తీరు ఉందని.. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టించడం దొంగల పార్టీకి దినచర్యగా మారిందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను టీడీపీ ఇకపై చూస్తూ ఊరుకోదని.. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా టీడీపీ భయపడదని ప్రత్తిపాటి తెలిపారు.

## చంద్రబాబు,లోకేష్‌ల గురించి మాట్లాడే అర్హత జోగికి లేదు

**- విలేకరుల సమావేశంలో మాట్లాడిన కొనకళ్ళ నారాయణరావు, కాగిత కృష్ణప్రసాద్**



మచిలీపట్నం (చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ గురించి మాట్లాడే అర్హత ఒక పిచ్చి పట్టిన కుక్కలాగా వాగుతున్న మంత్రి జోగి రమేష్‌కి లేదని జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అన్నారు . గత రెండు రోజుల క్రితం అమరావతి జోన్ - 5 ఇళ్ల స్థలాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ టీడీపీ అధినేత నారాచంద్ర బాబు నాయుడుపై ,నారా లోకేష్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు, పెడన నియోజకవర్గ ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జోకర్ రమేష్‌కి ఓటమి భయం పట్టుకొందని అందుకే నోటికి హద్దు అపులేకుండా మాట్లాడుతు న్నారని, అలాగైనా చంద్రబాబు గురించి మాట్లాడితే సీటు కంఫామ్ చేస్తాడని జోగి రమేష్ ఇలా మాట్లాడుతున్నాదని వారు అన్నారు .అమరావతి మాత్రమే రాజధాని కాదని ప్రకటించి ఆ ప్రాంతంలో చిన్న ఇటుకముక్క కూడా కట్టకపోగా ఇప్పుడు వచ్చి ఇళ్లస్థలాల పంపిణీ చేస్తున్నా. అని నాటకాలు అడుతుంటే చూసేవారు ఎవరు లేరని అదేవిధంగా ఇళ్ల స్థలాలు కూడా వైసీపీ నాయకులకు ,పార్టీకి సానుభూతి పరులకు మాత్రమే పంచుతా అందరికి ఆర్థిక సమానత్వం పెంచుతున్న అని పెద్ద పెద్ద మాటలు చెప్పడం ప్రజల లందరు గమనిస్తున్నారని సీఎంకు తప్పకుండ బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. మరి ముఖ్యంగా నిన్న పార్లమెంట్ లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి గిరిరాజ్ సింగ్ లిఖిత పూర్వకంగా గత 4 సంవత్సరాల్లో కేంద్రం 180715 ఇల్లు మంజూరు చేస్తే వాటిలో 2167 మాత్రమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించిందని ఆయన లేఖలో పేర్కొంటే కేంద్రం మంజూరు చేసిన ఇళ్లను కూడా నిర్మించలేని గృహ నిర్మాణాల శాఖకు అనర్హుడవి అని మంత్రి జోగి రమేష్‌ని విమర్శించారు .

అదేవిధంగా నైతిక విలువలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనీ సంకల్పంతో ఈ రోజుకు కూడా ప్రతిపక్షంలో ఉండికూడా ప్రజల తరుపున రోజుకు 18 గంటలు పనిచేస్తున్న యువ శ్రామికుడు నారా చంద్రబాబు నాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్),జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ ,బొర్రా కాశీ ,లంకె హరి ,మల్లుల కేదారేశ్వర రావు ,బోపతి రమేష్ ,దన శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు .

## చెరువులను తలపిస్తున్న ప్రధాన రాహదారులు

**- రహదారులు నిర్మించాలని టీడీపీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన**

**- టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత**



అవనిగడ్డ (చైతన్యరథం): నాగాయలంక ,కోడూరు ప్రధాన రహదారి నిర్మించాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. రహదారి గోతుల్లో వరి నాట్లు వేశారు. మహిళలు దుస్తులు ఉతికి నిరసన తెలిపారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అవనిగడ్డలో ఎమ్మెల్యేకు, షాడో ఎమ్మెల్యే దోచు కోవటమే పని తప్ప అభివృద్ధి చేయాలనే ఆలోచనే కానరావట్లే దన్నారు.

టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ళలో రోడ్లు మర మ్మత్తులు చేయకపోవటంతో నియోజకవర్గంలో అనేక రోడ్లు అధ్వాన్నంగా మారాయన్నారు. భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోడ్డు బాగు చేయలేకపోతే సాయంత్రం ఆరు గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు ఈ గోతులు వద్ద రోడ్లపై రాకపోకలు నిలిపివేయాలని ఎద్దేవా చేశారు.

## కోడికత్తి శ్రీనుకు ప్రాణహాని

**భద్రత కల్పించి నిజనిజాలు బయటకు తేవాలి**

**- టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ డిమాండ్**



విజయవాడ (చైతన్యరథం): విశాఖపట్నం విమానాశ్రయంలో వైఎస్ జగన్‌పై జరిగిన కోడికత్తి దాడి కేసులో ఆయనకు న్యాయస్థానం ఝలక్ ఇచ్చింది. ఘటన జరిగిన నాలుగేళ్ల తర్వాత జగన్ దాఖలు చేసిన రెండు పిటీషన్లలో ఒకదాన్ని విజయవాడ ఎన్ఐఏ కోర్టు గత మంగళవారం కొట్టేసింది. ఈ కేసులో కుట్రకోణం లేదని స్పష్టం చేసింది. అసలు కోడికత్తి ఒక డ్రామా అనేది రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి అర్థమైందని, కోడికత్తి డ్రామాకు కథ, స్క్రీన్ ప్లే, డైరక్షన్, నిర్మాత ప్రశాంత కిషోర్ అయితే జగన్ రెడ్డి నటుడు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఎద్దేవా చేశారు. తాజాగా విజయవాడ ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించారు. కోడికత్తి కేసులో శ్రీనివాస రావును బలిపశువును చేశారని అన్నారు. అప్పట్లో కోడికత్తి డ్రామా జరిగినప్పుడు ఏపీ పోలీసులపై నమ్మకం లేదని, ఎన్ఐఏతోనే విచారణ జరపాలని కోరిన జగన్ రెడ్డి... నేడు ఎన్ఐఏ విచారణను తప్పుబడుతూ లోతైన విచారణ జరపాలంటూ కేసులు వేయడం దారుణమన్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జనుపల్లి శ్రీనివాసరావుకు బెయిల్ రాకుండా అడ్డుకునేందుకు జగన్ విశ్వప్రయత్నం చేస్తున్నారని, నిందితుడు శ్రీనివాస్ బెయిల్ పై బయటకు వస్తే అసలు డ్రామా బయటపడుతుందనే భయంతోనే జగన్ రెడ్డి నిందితుడికి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని రఫీ మండిపడ్డారు. విశాఖ ఎయిర్ పోర్టులో క్యాంటీన్ నిర్వహకుడు టీడీపీ సానుభూతిపరుడు అని అతని ద్వారా చంద్రబాబు తనపై హత్యాప్రయత్నం చేయించారని గత ఎన్నికల్లో రాజకీయలబ్ది పొందిన జగన్...తాజా ఎన్ఐఏ తీర్పుకు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు.

బాబాయి వివేకా కేసులో సైతం నేరాన్ని చంద్ర బాబుపై నెట్టేందుకు వైసీపీ నేతలు చేయని ప్రయ త్నం లేదని, అనాడు హత్యపై సీబీఐ విచార ణ కోరిన జగన్... నేడు అదే సీబీఐ పై సజ్జల లాంటి వారిచే విమర్శలు చేయం చడం దుర్మార్గమన్నారు. కోడికత్తి శ్రీనివాస్ ప్రాణాలకు ముప్పు ఉందని, వెంటనే అత నికి భద్రత కల్పించి నిజనిజాలు బయట ప్రపంచానికి తెలియజేయాలని రఫీ కోరారు.

## విజయవాడ భవానీపురంలో పొంగి పొర్లుతున్న డ్రైనేజీ

**- ఇళ్లలోకి మురుగు నీరు చేరడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు**

**- బాధితుల్ని పరామర్శించిన మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య**



విజయవాడ (చైతన్యరథం): గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకి విజయవాడలోని 42వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని 300, 450 ఎస్.ఎఫ్.టీ కాలనీలో బ్లాక్స్ మధ్య వర్షపు నీరు నిలవడంతో ఇళ్లల్లోకి వర్షపు నీటితో పాటు డ్రైనేజ్ మురుగు నీరు పొంగి ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురౌతున్నారని టీడీపీ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులు వరద నీటిలో నానుతున్నా ఇంత వరకు అధికార పార్టీ నేతలు గానీ, అధికారులు గానీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గతంలోని బ్లాక్ మధ్య పార్కు నిర్మించేటప్పుడు ప్రతి బ్లాక్ కి వేస్ట్ వాటర్ మరియు వర్షపు నీరు వెళ్లేందుకు ఔట్ ఫాల్ డ్రైన్ ఏర్పాటు చేయమని సూచించడం జరిగిందని, కానీ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఈ సమస్య ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు 300, 450 కాలనీలోని బ్లాక్స్ మధ్య ఉన్న సమస్యలని పరిష్కరించాలని రామయ్య కోరారు.

## టీడీపీలో చేరిన మాల మహానాడు అధ్యక్షుడు ఆశీర్వాదం

**- పార్టీ కుండువా కప్పి ఆహ్వానించిన కన్నా లక్ష్మీనారాయణ**



సత్తెనపల్లి (చైతన్యరథం): సత్తెనపల్లి నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు గుంటూరు ఆశీర్వాదం బుధవారం సాయంత్రం పట్టణంలోని పివిఎస్ కళ్యాణ మండపంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. ఆశిర్వాదంకు పార్టీ కండువా కప్పిన కన్నా లక్ష్మీనారాయణ... ఆశ్వీర్వాదంను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ మాలమహానాడు అధ్యక్షుడు ఆశీర్వాదం మాట్లాడుతూ... కన్నా లక్ష్మీనారాయణ నాయకత్వంలో సత్తెనపల్లి నియోజకవర్గంలో టీడీపీ విజయానికి, కన్నా విజయానికి కృషి చేస్తానన్నారు. ఆశీర్వాదం సత్తెనపల్లి నియోజకవర్గంలో మాల మహానాడు అధ్యక్షుడిగా గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో తురక మేరీగ్రేస్, చంద్రబాబు, వసంత, అతుకూరి నాగేశ్వరరావు, దుపాగుంట్ల జానకిరామ రావు, ఏకుల రాజశేఖర్, చిన్నమల్లు మోహన్‌బాబు, పూజల వెంకట కోటయ్య, మొక్కపాటి రామచంద్రరావు, కట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

**- తిరువూరులో మహాశక్తి కార్యక్రమంపై టీడీపీ ప్రచారం**



తిరువూరు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో గెలిచిన వెంటనే నియోజకవర్గంలోని తండాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ హామీ ఇచ్చారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో అనేక తండాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. బుధవారం మహిళల శక్తి మహాశక్తిని నిరూపిస్తూ జోరు వానలో మూడవరోజు వేమిరెడ్డిపల్లి తండాలో మహాశక్తి కార్యక్రమం చేపట్టారు. మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మట్ట వేణుగోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు తొర్రి కృష్ణ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కవులూరి రాజా, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఇవి చెరువులా? రహదారులా?

**- నెల్లూరులో రోడ్లపై మడుగులో కూర్చుని టీడీపీ నేతల నిరసన**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులో రహదారులు నరకప్రాయంగా మారాయి. ప్రధాన రహదారి సైతం అధ్వానంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలోని వేదయపాలెం సెంటర్ వద్ద రహదారి చెరువును తలపిస్తోంది. నగరంలోని కేశవులనగర్ రహదారికి మరమ్మతులు చేపట్టాలని వరదనీటిలో తెలుగుదేశం నేతలు నిరసన చేపట్టారు. గుంతలమయమైన దారిలో నిత్యం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వేలాది మంది ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తారు. గత ఎనిమిది నెలలుగా రహదారి గుంతలమయమై ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8నెలలుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా.. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై గుంతల్లో మోకాళ్ల లోతులో వర్షపు నీరు చేరిందన్నారు.

ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ మార్గంలోనే తిరుగుతున్నా పట్టించుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

### అధికార పార్టీ నాయకుల..

# తప్పుడు కేసులకు టీడీపీ తలొగ్గదు

**- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో అధికారం పేరుతో వైసీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న అక్రమాలను ప్రశ్నించిన టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టినంతా మాత్రాన తాము తలొగ్గమని.. పల్నాడుజిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడి అక్రమాలు, దోపిడీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. బుధవారం వినుకొండలో మీడియాతో మాట్లాడిన జీవీ ఆంజనేయులు... రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అధికారపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పార్టీ అండదండలతో అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో మట్టి మాఫియా, ఇసుక మాఫియా, అక్రమ గ్రానైట్ వ్యాపారాలు చేస్తూ.. ప్రకృతి వనరులను దోచుకుంటున్నారని జీవీ ధ్వజమెత్తారు. బడుగు బలహీనవర్గాలకు గత ప్రభుత్వాలు కేటాయించిన భూముల్ని, పోరంబోకు భూముల్ని అక్రమిస్తున్న వైసీపీ నేతలు... కోళ్ల వ్యాపారాలు, ఆవుల ఫారాలు నిర్మించుకుంటున్నారని, ప్రభుత్వ భూముల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు చేపట్టిన అక్రమ తవ్వకాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని జీవీ డిమాండ్ చేశారు. అధికార పార్టీ నేతల దోపిడిని ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలు, స్థానికులపై పోలీసుల చేత బలవంతపు కేసులు పెట్టించి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వైసీపీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడి ఫ్యాక్టరీలోకి గానీ, అతని భూముల్లోకి గానీ తాము వెళ్లలేదన్నారు. నిరసన తెలిపిన రోజున సీసీ కెమెరాలు, పాత్రికేయులు, ప్రజలు అందరూ అక్కడే ఉన్నారని, కానీ తమ నట్లు, బోల్టులు పోయాయని.. వాటిని జీవీ ఆంజనేయులు, టీడీపీ నాయకులు తీసుకువెళ్లారంటూ మాపై నీచమైన ఆలోచనలతో ఎమ్మెల్యే తప్పుడు కేసులు పెట్టించడం దుర్మార్గమన్నారు.

ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు.. అనేక అవినీతి, అక్రమాలు, భూ దందాలకు పాల్పడుతున్నాడు. అతని అవినీతి చరిత్రను త్వరలోనే ప్రజల్లోకి తీసుకెళ్తాం. బ్రహ్మ నాయుడి ఒత్తిళ్లకులోనై, పోలీసులు మాపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడంట్ల సరికాదు. బ్రహ్మనాయుడి అహంకారాన్ని, అవినీతిని, అక్రమాలను, దౌర్జన్యా ర్జలను ప్రజలు గుర్తించారని జీవీ వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నిక ల్లో బ్రహ్మనాయుడిని నియోజకవర్గం నుంచి తరిమి కొట్టడంట్ల ఖాయమని జీవీ వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్యే చేతగానితనంతోనే రోడ్లకు ఈ దుస్థితి

**- గుంటూరులో వినూత్న రీతిలో నిరసన చేపట్టిన టీడీపీ నేత నసీర్**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగర ముఖ్య రహదారుల దుస్థితిపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల్లో పడక మంచాలు వేసి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని నందివెలుగురోడ్డు, పొన్నూరు ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఈ దుస్థితికి కారణం స్థానిక ఎమ్మెల్యే చేతకానితనమేన్నారు. నాలుగు సంవత్సరాల వైసీపీ పాలనలో గుంతలు పడిన రహదారులపై కనీసం తట్ట మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. చినుకు పడితే రహదారులు చిత్తడిగా మారిపోవడమే కాకుండా నీరు నిలిచి ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. ప్రతి రోజు వందలాది బస్సులు, ప్రజలు ప్రయాణం చేసే నందివెలుగు రోడ్డుపై నిత్యం మురికి నీరు, వర్షపు నీరు చేరడంతో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారాయన్నారు. వర్షాలకు తోడు మురుగు నీరు రోడ్లపై ప్రవహించడంతో కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారని, పదిరోజుల్లో రోడ్ల నిర్మాణం చేపట్టక పోతే ఆర్అండ్‌బి కార్యాలయాన్ని ముట్టడిస్తామని నసీర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి షేక్.రబ్బానీ, జ్యోతుల జస్వంత్, వజ్జలక్ష్మి, వాణి చౌదరి, ముప్పా శైలజ, మజహార్, జమీర్, బొమ్మసాని శ్రీనివాస్, రెహ్మాన్, కొనకల్లా సత్యం,అతవుల్లాహ్ పాల్గొన్నారు.

## ముంపుకు గురైన పొలాలను పరిశీలించిన వెనిగండ్ల

- గుడ్లవల్లేరు, దోకిపర్రు, కవుతరం, వడ్లమన్నాడులో పర్యటన
- ముంపుకు గురైన పొలాల పరిశీలన, సమస్యలు తెలుసుకున్న టీడీపీ నేత
- రైతులకు చేతనయినంత సాయం చేస్తానని వెల్లడి



గుడివాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్లరాము గుడ్లవల్లేరు మండలంలో ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా కాలువలు పొంగిపొర్లుతుండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుడ్లవల్లేరు మండలం దోకిపర్రు గ్రామంలో నుంచి వెళ్తున్న వడ్లమన్నాడు డ్రైన్‌లో గుర్రపు డెక్క అడ్డుపడడంతో నీటి ప్రవాహానికి ఇబ్బందులు తలెత్తాయి. రైతులు తమ సమస్యను వెనిగండ్లకు రాము దృష్టి తీసుకురాగా వెంటనే ప్రొక్లైన్ ఏర్పాటుచేసి గుర్రపు డెక్కతో పాటు పూడిక తీసే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణం గా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షం నీటికి కాలువలు, డ్రైన్లు పొంగి పొర్లుతుండటంతో పొలాల్లోని నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులు చూడలేక వారికి సాయపడాలని ఉద్దేశంతో ప్రొక్లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని, కాలువలు సరి చేయడం ద్వారా వర్షపు నీరు త్వరితగతిన దిగువక పోయే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వడ్లమన్నాడు డ్రైన్ గతంలో ఎప్పుడూ ముంపుకు గురికాలేదని, అధికారా పార్టీ నేతలు నాలుగేళ్లగా డ్రైన్ల మరమ్మతులు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకటరావు, దోకిపర్రు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ వీరమాచినేని శివప్రసాద్, వీరమాచనేని మురళి, జోగి వెంకటేశ్వర రావు, గోశాల లవ కుమార్, జోగి దుర్గాప్రసాద్, మోర్ల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## చిత్త శుద్ధిలేని చెత్త ఎమ్మెల్యే కైలే అనిల్

- రైతు కష్టం పట్టని రాక్షస పాలకుడు జగన్ రెడ్డి
- నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా త్వరలో 'రైతు పోరుబాట'
- నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): రైతాంగాన్ని నిలువునా పాతేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో జగన్‌రెడ్డి పాలన సాగుతోంది. గుర్రపు డెక్క, తూటుకాడలతో డ్రైన్లు పూడుకుపోయి వందలాది ఎకరాలు నీట మునగడానికి జగన్ రెడ్డి చేతకాని పాలన, స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అవినీతే ప్రధాన కారణమని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు పామర్రు నియోజకవర్గం పెదపారపూడి మండలం మోపర్రు గ్రామంలో నీట మునిగిన వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. డ్రైన్లలో పూడుకున్న సిల్ట్ తొలగించాల్సిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ నాకు సంబంధం లేదు, కాంట్రాక్టర్ పనులు చేయడం లేదంటూ సిగ్గులేకుండా నెపం కాంట్రాక్టర్లపై నెట్టేస్తున్నాడు. వేసవికాలంలో పనులు చేయకుండా వర్షాకాలం వచ్చాక పనులు చేయాలంటూ చెప్పడం ఎమ్మెల్యే అనిల్ అజ్ఞానానికి నిదర్శనం. చిన్నపాటి కాలువల్లో పూడికలు తొలగించలేని ఎమ్మెల్యే ఉండి ఏం లాభం అని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం, అధికార పార్టీ నాయకుల ధన దాహానికి రైతులు బలైపోవాలా? డ్రైన్ వాటర్ కారణంగా ముంపునకు గురై, పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలి. లేకుంటే.. వారికి న్యాయం చేసే వరకు ఎమ్మెల్యే దిష్టిబొమ్మలతో 'రైతు పోరుబాట' చేపడతామని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు.

## మహిళాభ్యుదయమే తెలుగుదేశం లక్ష్యం

- తునిలో యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమ ప్రచారం



తుని (చైతన్యరథం): మహిళాభ్యుదయమే టీడీపీ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ నేత యనమల కృష్ణుడు వ్యాఖ్యానించారు. తుని మండలంలో తెలుగుదేశంపార్టీ మహాశక్తి యాత్రలకు విశేష స్పందన లభిస్తుందని, రెండోరోజు చేపూరు గ్రామంలో మహాశక్తి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో మహిళాభ్యుదయం కోసం చేసిన ప్రణాళికలను వివరిస్తూ యనమల కృష్ణుడితో కలిసి మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. మహాశక్తి ర్యాలీని ప్రారంభించిన యనమల కృష్ణుడు మాట్లాడుతూ... ఈ పథకం ద్వారా మహిళలకు లభించే ప్రయోజనాలను వివరించారు. చంద్రబాబు నాయకత్వంలోనే మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించారని, రేపటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మహాశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు పోల్నాటి శేషగిరిరావు, ఎస్ఎల్ రాజు, మోతుకూరి వెంకటేష్, అప్పన రమేష్, వంగలపూడి బుజ్జి, గాది వరహాల బాబు, పేకేటి హరికృష్ణ, కొండ్ర నాగేశ్వరరావు, పక్కుర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల పండగ మత సామరస్యానికి ప్రతీక

- సి.మల్లవరం మొహరం పీర్ల పండగ ఊరేగింపులో పాల్గొన్న పులివర్తి నాని



చంద్రగిరి (చైతన్యరథం): మత సామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగ జరుపుకుంటారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం, సి.మల్లవరం పంచాయితీలో మొహర్రం పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. బుధవారం ముస్లింలు ప్రత్యేకంగా ఉపవాసదీక్షలు చేపట్టారు. కాలూరు క్రాస్ నుంచి పీర్లను ఊరేగింపుగా ముస్లిం పేటకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ముస్లింలు,హిందువులు కలిసి జరుపుకునే పండుగ పీర్ల పండుగ అని పేర్కొన్నారు.

**అధికారంలోకి వచ్చిన 6నెలల్లో షాదీ మహల్ పులివర్తి నాని**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 6 నెలలో ముస్లిం పేటలో షాదిమహల్ నిర్మిస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మనోహర్ చౌదరి, అశోక్,రవిచంద్ర నాయుడు, నవీన్,రంజిత్ షావలి,అభి బుల్ల, చాంద్ భాషా, రఫీ, బాబూలాల్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీమ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

మిషన్ రాయలసీమపై కరపత్రాలు పంపిణీ చేసిన తెలుగు యువత



పుట్టపర్తి (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించిన మిషన్ రాయలసీమ కరపత్రాల పంపిణీలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం, ఓబుల దేవర చెరువు పట్టణం నందు మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆదేశాల మేరకు తెలుగుయువత ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ కూడలి, వారపు సంత,మెయిన్ బజారు మరియు పెట్రోల్ బంకులు, టీ కొట్ల వద్ద మిషన్ రాయలసీమ కరపత్రాలను పట్టణ ప్రజలకు వివరించి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవిష్యత్ తరాలు బాగుండాలన్న రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం చారిత్రాత్మక అవసరమన్నారు.

# రాప్తాడును ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసు

- ఎవరు దౌర్జన్యాలు, భూ అక్రమాలు చేస్తున్నారో కూడా తెలుసు
- మినీ మ్యానిఫెస్టో ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గంలో ఎవరు అభివృద్ధి చేశారో.. ఎవరు దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు, మట్టి మాఫియాగా మారారో ప్రజలకు తెలుసని మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం, ఎన్.ఎస్.గేట్, దామాజిపల్లి గ్రామాలలో మినీ మ్యానిఫెస్టోపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి జరిగింది.. ఇప్పుడు ఏం జరుగుతోందన్నది గ్రామస్థులకు వివరించారు. మినీ మ్యానిఫెస్టోలో మహిళలకు మేలు చేకూర్చే విధంగా ప్రతి ఒక్కరికీ ఫించన్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమ్మకు వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు టీడీపీ అమలు చేస్తుందన్నారు. ఈసారి టీడీపీ అధికారంలోకి వస్తే మరింత మెరుగ్గా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. దొంగ ఓట్లతో పాటు రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ అని జగన్ రెడ్డి, రాప్తాడు నియోజకవర్గంలో ఒకసారి గెలిపించండి అంటూ ప్రకాష్ రెడ్డి వేడుకుంటే ప్రజలు నమ్మి ఓట్లు వేశారన్నారు. కానీ వారు గెలిచిన తరువాత ఏం చేశారని నిలదీశారు.

వీరి పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేద న్నారు. పైగా దౌర్జన్యాలు, మట్టి మాఫియా, భూ మాఫియాలు ఏర్పడి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వీరిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సునీత అన్నారు.

# జోగి రమేష్.. నోరు అదుపులో పెట్టుకో..

- మానాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు
- పెడనలో మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం... అడ్డుకున్న పోలీసులు





పెడన (చైతన్యరథం): అమరావతి వేదికగా రాష్ట్ర మంత్రి జోగి రమేష్ టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్‌లపై చేసిన వ్యాఖ్యాలను ఖండిస్తూ బుధవారం పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగితా కృష్ణ ప్రసాద్ అధ్వర్యంలో గూడూరులో టీడీపీ నేతలు మంత్రి జోగి రమేష్ దిష్టి బొమ్మదహన కార్యక్రమాన్ని చేపట్టారు. మంత్రి జోగి రమేష్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... ఆందోళనకు దిగిన టీడీపీ నేతలను, కార్యకర్తలు అడ్డుకుని అరెస్టు చేసి గూడూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిని టీడీపీ నేతలు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, గుడివాడ టీడీపీ నేత వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, వీరంకి గురుమూర్తి తదితరులు పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి తనకు సీటు ఇవ్వరని తెలిసి మెప్పు కోసం మంత్రి జోగి రమేష్ సిగ్గువిడిచి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం కూడా నవ్వుతూ ప్రోత్సహించడం సరికాదన్నారు. అతని భాష, చేస్తున్న వ్యాఖ్యలను చూసి ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు రాజకీయంగానే సద్విమర్శలు చేశామని, ఇకపై తామూ వ్యక్తిగతంగా విమర్శించాల్సి వస్తుందని హెచ్చరించారు. బంటుమిల్లిలో మంత్రి కాన్వాయ్ వెళ్తుండగా లేచి నిలబడలేదని ఓ టీసీ వ్యక్తిపై కేసు పెట్టిస్తారా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలు మంత్రి రమేష్‌ను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పలువురు నాయకులు జోగి రమేష్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరదాల చాటున, బారిగేట్ల మధ్యలో, వేలాది పోలీసుల భద్రతతో జనాల్లోకి వెళ్ళితే ప్రజలు ఎక్కడ కొడతారన్న భయంతో హెలికాప్టర్‌లో సభలకు వెళ్లే సీఎం జగన్... భద్రత లేకుండా ప్రజల్లోకి వెళ్లగలరా? అని ప్రశ్నించారు.

వైసీపీ ప్రభుత్వంలో మోసపోయిన ప్రతి ఒక్కరికి భరోసా ఇస్తూ పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ ని విమర్శించే అర్హత జోగి రమేష్ కు లేదన్నారు. తమ పార్టీ నేతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. అనంతరం జోగిరమేష్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఇంటింటికి మీ బొజ్జల..

- ఎన్నికల ప్రచారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



జంగాలపల్లి (చైతన్యరథం): ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను బొజ్జల సుధీర్ రెడ్డి తెలుసుకున్నారు. అయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో అన్ని సమస్యలే మాజీమంత్రి గోపాల్ అన్న చేసిన అభివృద్ధి తప్ప ఈ ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నైనార్ పున్నారావు, రెడ్డివారి గురువారెడ్డి, చెంచయ్య నాయుడు, ధనంజయులు నాయుడు,పాపి రెడ్డి, శివ శంకర్ రెడ్డి, సూరి నాయుడు, నైనార్ బాలాజీ రావు, కృష్ణవేణి, నరసింహనా యుడు, చంద్రయ్య, అశ్వద్ధామ, గుణ యాదవ్, మునయ్య, వెంకటేష్, ప్రభాకర్, బట్ట కృష్ణయ్య, సుబ్బరామయ్య, హరి, వెంకట ముని, సురేష్ రాఘవులు, గురవయ్య, మోహన్, ఏర్పేడు మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ వెయ్యి కోట్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్




ప్రొద్దుటూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో పేదల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు రూ.వెయ్యి కోట్లు వెచ్చించామని చెబుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ఈ విషయంలో శ్వేతపత్రం విడుదల చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేను డిమాండు చేశారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏడాదికి రూ.500 కోట్లు తెప్పిస్తానని చెప్పిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని, ఈ నాలుగేళ్లల్లో 2వేల కోట్లతో ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పమంటే, రూ.3375 కోట్లు అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడం కాదా అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఏ ఒక్క పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల కుటుంబానికి ఇళ్లు నిర్మించి ఇవ్వకపోగా, ఇళ్ల నిర్మాణం కోసం రూ.వెయ్యి కోట్లు వెచ్చించామని చెప్పడంతో సరిపోదని, దీనిపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మరో వింత ఏమంటే నియోజకవర్గంలో సంక్షేమం కోసం రూ.1354కోట్లు తెప్పించానని చెప్పడం మరీ విడ్డూరంగా ఉందన్నారు.

## మహాశక్తి పథకాలపై ఏలూరులో తెలుగు మహిళల ప్రచారం



ఉంగుటూరు (చైతన్యరథం): టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఏలూరు జిల్లా తెలుగ మహిళ ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల సునీత వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గంలోని భీమడోలు మండలం లక్ష్మీపురం గ్రామంలో మహాశక్తి చైతన్య యాత్ర ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

మహా శక్తి పథకంలో భాగంగా తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతాయన్నారు.

## అబద్ధం చెప్పాడు... కాకి పొడిచింది

**ఆప్ ఎంపీపై బీజేపీ నేతల సెటైర్లు**



ఢిల్లీ / అమరావతి : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ రాఘవ్ చద్దా మంగళవారం పార్లమెంటు భవనం వెలుపల ఫోన్‌లో మాట్లాడుతుండగా ఓ కాకి ఆయనను తన్నింది. హఠాత్తుగా జరిగిన ఈ పరిణామానికి ఆయన కాస్త కంగారుపడ్డారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీనిపై భారతీయ జనతా పార్టీ నేతలు స్పందించారు. ఝూత్ బోలే కౌవ్వా కాటే అంటే (అబద్దాల కోరును కాకి పొడుస్తుంది) అనే పాత హిందీ సామెతతో చురకలు అంటించారు. బీజేపీ ఢిల్లీ యూనిట్ ఈ ఫోటోను ట్వీట్ చేస్తూ.. అబద్దాలు ఆడితే కాకి పొడుస్తుందనే సామెత ఉందని, ఇప్పటి వరకు దీని గురించి మనం వింటూ వచ్చామని, కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నామని వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఈ పోస్టుకు గంటల్లోనే వేలాది లైక్స్ వచ్చాయి. అలాగే వేలాది మంది రీట్వీట్ చేశారు. బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు తేజీందర్ పాల్ సింగ్ భగ్గా కూడా ట్విట్టర్ వేదికగా... గౌరవనీయులైన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీపై కాకి దాడి చేసిందనే విషయం తెలిసి నాకు చాలా బాధ వేసిందని, మీరు ఎల్లకాలం ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

## మంచం కింద మొసలి..

**- మంచంపైన ఇంటి యజమాని.. తెల్లారి కళ్లు తెరవగానే..**



ఉత్తరప్రదేశ్ : లఖీంపుర్ ఖీరీలోని ధీరా పోలీస్‌స్టేషన్ పరిధిలోగల ఫుట్హా గ్రామంలోని ఆ ఇంటిలోని వారంతా ఆ క్షణంలో వణికిపోయి, బయటకు పరుగులు తీశారు. ఆ ఇంటి బెడ్‌రూంలోని మంచం కింద రాత్రంతా ఒక భారీ మొసలి నక్కివుంది. ఉదయాన్నే అది వారి కంటపడింది. అంతే ఇంటి లోని వారందరికీ ఆ క్షణంలో ప్రాణాలు పోయినట్లు అనిపించింది. వెంటనేవారంతా బయటకు పరుగులు తీశారు. ఈ విషయం గ్రామంలోని వారందరికీ తెలియడంతో వారంతా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంతలో ఈ సమాచారాన్ని ఎవరో అటవీశాఖ అధికారులకు చేరవేశారు. అయితే వారు వచ్చేలోగానే గ్రామస్తులంతా కలసి దానిని ఒక సంచీలో బంధించి నదిలో వదిలివేశారు. మీడియాకు అందిన సమాచారం ప్రకారం ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శారదా నదిలోకి వరదనీరు చేరింది. ఈ నేపథ్యంలోనే శారదా నది నుంచి కొట్టుకువచ్చిన ఒక మొసలి గ్రామానికి చెందిన లాలా రామ్ ఇంటిలోనికి ప్రవేశించింది. అది రాత్రంతా మంచం కిందే ఉంది.

## హెడ్‌సెట్‌తో డ్రైవింగ్ చేసే వారిపై 20వేల జరిమానా?

అమరావతి : ఏపీలో హెడ్‌సెట్, ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని డ్రైవింగ్ చేసే వాహనదారులపై రూ.20 వేల జరిమానా వడ్డిస్తారన్న వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాష్ట్రంలో కలకలం రేగుతోంది. దీంతో ఏపీ రవాణా శాఖ కమిషనర్ తాజాగా ఈ అంశంపై స్పందించారు. ఇదంతా అసత్య ప్రచారమని స్పష్టం చేశారు.

మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం ఇయర్ ఫోన్ లేదా హెడ్ ఫోన్ పెట్టుకుని వాహనం నడుపుతూ పట్టుబడితే రూ.1500 నుంచి రూ.2 వేల జరిమానా విధిస్తున్నట్టు చెప్పారు. పదేపదే ఇదే నేరం చేస్తే రూ.10 వేల వరకూ జరిమానా విధించే అవకాశం ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే రాష్ట్రంలో సవరించిన జరిమానాలు విధిస్తున్నట్టు కమిషనర్ పేర్కొన్నా రు.ప్రస్తుతం ఉన్న రూల్స్ చాలా కాలంగానే అమల్లో ఉన్నాయని చెప్పిన ఆయన, జరిమానా పెంపు ఆలోచన లేదని స్పష్టం చేశారు.

# మరో రెండు రోజులు భారీ వర్షాలు

- రాష్ట్రంలో 10 జిల్లాలకు రెడ్ అలర్ట్
- అత్యవసర పరిస్థితుల్లో 9000113667, 040-21111111 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచన
- ఐటీ ఉద్యోగుల లాగ్-ఔట్ వేళల మార్పు ఆగస్ట్ 1 వరకు పొడిగింపు



అమరావతి, హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఇలా ఉంటే వాతావరణ శాఖ. ఏపీకి మరోసారి భారీ వర్ష సూచన చేసింది. రాష్ట్రంలో గురు, శుక్రవారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని 10 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరితో పాటు ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ ఇచ్చారు. మరో 9 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం, పార్వతీపురం, మన్యం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అటు బంగాళాఖాతం లో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. వాయువ్య దిశగా పయనిస్తూ ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా వైపుగా తీవ్ర అల్పపీడనం పయనిస్తోంది. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మంగళవారం ఉదయం 8:30 గంటల నుండి 24 గంటల్లో కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లోని ఐదు చోట్ల అతి భారీ వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, ఏలూరు జిల్లా నూజివీడులో 12 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఏలూరు పట్టణంలో 11 సెంటీమీటర్లు, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులో, కృష్ణా జిల్లా మచిలీపట్నంలో 10 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. విశాఖ, విజయవాడ నగరాలు ఎడతెరిపిలేని వర్షాలతో అతలాకుతలమయ్యాయి.

## హైదరాబాద్‌లో లులూగ్రూప్ మాల్ ప్రారంభం

- రూ.3500 కోట్ల పెట్టుబడితో 2 వేల మందికి ఉపాధి



హైదరాబాద్ (చైతన్యరథం): గ్లోబల్ హైపర్ మార్కెట్ చెయిన్ అయిన లులూ గ్రూప్ ఆగస్టు నెలలో కూకట్‌పల్లిలో మెగా షాపింగ్ మాల్‌ను ప్రారంభించనుంది. ఇది తెలంగాణలో తొలి లులూ మాల్ కావడం గమనార్హం. దేశంలోని అతిపెద్ద షాపింగ్స్ మాల్స్‌లో ఒకటైన ఈ మాల్ ఏకంగా 5 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉండనుంది. కేపీహెచ్‌బీలో ఉన్న మంజీరా మాల్‌ను లులూ గ్రూప్ రీబ్రాండింగ్ చేస్తోంది. తెలంగాణలో రూ.3500 కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు లులూ గ్రూప్ ఛైర్మన్ ఎంఏ యూసుఫ్ అలీ గత నెలలో ప్రకటించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ఈ లులూ మాల్ ద్వారా 2 వేల మందికి ఉపాధి లభించనుంది. రూ.2500 కోట్లతో హైదరాబాద్‌లో మరో డెస్టినేషన్ మాల్ ఏర్పాట్ చేయనున్నట్లు యూసుఫ్ అలీ తెలిపారు. వాస్తవానికి హైదరాబాద్ కంటే ముందే విశాఖపట్నంలో లులూ మాల్ ఏర్పాటు కావాల్సింది. ఈ మేరకు గత టీడీపీ హయాంలోనే చంద్రబాబునాయుడు లులూతో ఒప్పందం కుదిరింది. కానీ 2019 ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడం, ప్రభుత్వ అరాచకాల్ని తట్టుకోలేక లులూ గ్రూప్ ఏపీ నుంచి తరలిపోయింది. మన దేశంలో ఇప్పటికే కొచ్చి, తిరువనంతపురం, బెంగళూరు, లక్నో, కోయంబత్తూరు నగరాల్లో లులూ మాల్స్ ఉన్నాయి. త్వరలోనే నోయిడాలోనూ లులూ మాల్ రానుంది. కూకట్‌పల్లిలో ఏర్పాటు చేయబోతున్న లులూ మాల్ కాకుండా.. ఎగుమతులు జరిపే లక్ష్యంతో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ మీట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను లులూ గ్రూప్ చెంగిచర్లలో ఏర్పాటు చేయనుంది. రోజుకు 60 టన్నుల మాంసం ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఈ ప్లాంట్ కోసం లులూ గ్రూప్ రూ.200 కోట్లు ఖర్చు చేయనుంది. కేరళలోని త్రిసూర్ జిల్లాకు చెందిన ఎంఏ యూసుఫ్ అలీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో 2000 సంవత్సరంలో లులూ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు.

## కరెంట్ అడిగితే కాల్చేశారు

- నిరసనకారులపై పోలీసుల కాల్పులు

బీహార్ : విద్యుత్ సరఫరా సమస్యలపై ఆందోళన చేస్తున్న నిరసనకారులపై పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన బుధవారం బీహార్‌లోని కటిహార్ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని బర్సోయి ప్రాంత ఎస్డీఓ కార్యాలయం వద్ద ఈ ఘర్షణర్ష తలెత్తింది. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరసిస్తూ స్థానికులు ఆందోళనకు దిగారు. అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా.. కొందరు ఆందోళనకారులు వారిపై రాళ్లు రువ్వారు. దీంతో ఘర్షణర్ష మొదలైనట్లు సమాచారం. ఈ నేపథ్య లోనే పోలీసులు కాల్పులు జరిపారు.

కాల్పుల్లో ఓ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని, మరో ఇద్దరుద్ద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారని సమాచారం. స్థానికుల సమాచారం ప్రకారం ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మెయింటెనెన్స్ పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా నిలిపి వేసినట్లు సమాచారం. దీంతో కోపంతో స్థానికులు బస్తాల్ చౌక్ వద్ద ఆందోళన చేశారు.

## తీవ్ర సంక్షోభంలో బైజూస్..

- దూబాయ్‌లో నిధుల సమీకరణ కోసం బైజు రవీంద్రన్ విశ్వప్రయత్నాలు
- నిధుల సేకరణ కష్టంగా మారడంతో ఇన్వెస్టర్ల వద్ద కన్నీటిపర్యంతం



ఢిల్లీ : కరోనా సమయంలో మార్పులను అందిపుచ్చుకుంటూ వేగంగా ఎదిగిన బైజూస్ తీవ్ర సంక్షోభంలో మునిగిపోయింది. భారత ఎడ్ టెక్ రంగంలో అగ్రగామిగా పేరుపడ్డ బైజూస్ సంస్థ ప్రస్తుతం పీకల్లోతు సంక్షోభంలో కూరుకుపోయింది. భారీగా అంతర్జాతీయ నిధుల సమీకరణ, ఇతర సంస్థల కొనుగోళ్లు, విలీనంతో వేగంగా విస్తరించింది. కరోనా సంక్షోభం ముగిశాక డిజిటల్ విద్యకు ఆదరణ తగ్గిందని, సంస్థలో నిధులు రాకడ కూడా తగ్గడంతో పీకల్లోతూ కష్టాల్లో కూరుకుపోయిందని ఆ సంస్థ వ్యవస్థాపకుడు బైజు రవీంద్రన్ ఇన్వెస్టర్ల వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. లాభాలు లేక, అంతర్జాతీయ ఇన్వెస్టర్ల అదనపు పెట్టుబడులు అందక కొట్టుమిట్టాడుతోంది. ఇప్పటికే సంస్థ ఆర్థిక కార్యకలాపాల నిర్వహణపై సందేహాలు వ్యక్తమవుతుండటంతో కేంద్రం స్వయంగా రంగంలోకి దిగింది. ఏప్రిల్‌లో ప్రభుత్వ అధికారులు బెంగళూరులోని సంస్థ కార్యాలయంపై రెయిడ్ నిర్వహించి పలు పద్దు పుస్తకాలు, కంప్యూటర్లు సీజ్ చేశారు. బైజూస్ త్వరగా గాడిన పడకపోతే భారత స్టార్టప్ సంస్థలపైఅంత ర్జాతీయంగా సందేహాలు మొదలయ్యే అవ కాశం ఉందన్న వ్యాఖ్యలు కూడా వినబడుతున్నా యి. 2015-2020 మధ్య కాలంలో భారత్‌లో వేగంగా జరిగిన డిజిటలీకరణను అంది పుచ్చుకుని ఆన్‌లైన్ విద్యాబోధన వైపు మళ్లారు. దేశంలో భారీగా తగ్గుతున్న డాటా ధరలూ ఇందుకు కలిసివచ్చాయి. కరోనా సంక్షోభంలో ప్రజలు డిజిటల్ ప్రపంచంవైపు మళ్లడం ఆయనకు మరింతగా కలిసి వచ్చింది. ఈ క్రమంలోనే అనేక అంతర్జాతీయ సంస్థలు బైజూస్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు కుమ్మరిం చాయి. ఈ నిధులతో రవీంద్రన్ దూకుడుగా పలు ఎడ్ టెక్ సంస్థలు కొనుగోలు చేస్తూ ఈ రంగంలో వేగంగా విస్తరించారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కానీ కరోనా నుంచి ప్రపంచం కోలుకున్నాక డిజిటల్ బూమ్ కాస్త నెమ్మదించింది. ఈ పరిస్థితుల్లోనూ రవీంద్రన్ నిధుల సమీకరణ కోసం దూకుడుగా ముందుకెళ్లారని, డబ్బుల పొదుపు, సంస్థను లాభాల బాట పట్టించడంపై దృష్టి పెట్టలేదని కొందరు ఉద్యోగులే ఆరోపణలు గుప్పించారు. ఈ పరిణామాల నేపథ్యంలో 2022లో పలువురు కీలక ఉద్యోగులు, బోర్డు సభ్యులు సంస్థను వీడారు. సంస్థ కార్పొరేట్ ఆర్థిక వ్యవహారాల నిర్వహణకు సంబంధించి రవీంద్రన్ భిన్నమైన పంథాను ఎంచుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా నిధుల సమీకరణకు సంబంధించి ఇన్వెస్టమెంట్ బ్యాంకర్లను సంప్రదిం చడానికి బదులు ఆయన తన చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ అనితా కిషోర్‌పైనే అధికంగా ఆధారపడ్డారని చెబుతారు. మరోవైపు, 2021 సంవ త్సరం ఆర్థిక లావాదేవీలకు సంబంధించి అకౌం ట్స్ నిర్వహణ సరిగా లేకపోవడంతో ఇన్‌కం ట్యాక్స్ అధికారులు కూడా బైజూస్‌పై దృష్టిసా రించారు. విదేశీ మారకద్రవ్య నిబంధనల ఉల్లం ఘనలు జరిగాయ ని ఆరోపణలు వెల్లువెత్తాయి. దాదాపు అర బిలియన్ డాలర్ల పెట్టుబడులు బైజూస్ పద్దు పుస్తకాల్లో కనిపించలేదని కొందరు విదేశీ ఇన్వెస్టర్లు ఆరోపించారు. ఈ విషయమై కొందరు అమెరికా ఇన్వెస్టర్లు కోర్టులో కేసులు కూడా వేశారు. ఈ నేపథ్యంలో తీవ్ర ఒడిదుడుకుల్లో కూరుకుపోయిన బైజూ రవీంద్రన్ ప్రస్తుతం దుబాయ్‌లో అంతర్జాతీయ నిధుల సమీకరణ కోసం ప్రయత్నిస్తూ ఒకానొక సమయంలో కన్నీటి పర్యంతమయ్యారట.

# బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై ఆంక్షలు ఎత్తివేయాలి

## - ఆంక్షలను తొలగించాలని భారత్‌ను కోరనున్న ఐఎంఎఫ్ -

వాషింగ్టన్: బియ్యం ఎగుమతులపై ఆంక్షలను ఎత్తివేయాల్సిందిగా భారత్‌ను కోరతామని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ తెలిపింది. రాబోయే పండుగ సీజన్‌లో దేశీయ సరఫరాను పెంచడానికి, రిటైల్ ధరలను అదుపులో ఉంచడానికి భారత ప్రభుత్వం జూలై 20న బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతిని నిషేధించింది. దేశం నుండి ఎగుమతి అయ్యే మొత్తం బియ్యంలో ఈ రకం బియ్యం 25శాతం. ఎగుమతుల్లో ఎక్కువ భాగం ఉండే పార్-బాయిల్డ్ నాన్ బాస్మతి బియ్యం, బాస్మతి బియ్యం ఎగుమతి విధానంలో ఎలాంటి మార్పు ఉండదని ఆహార మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుత వాతావరణంలో, ఈ రకమైన పరిమితులు ప్రపంచంలోని ఇతర దేశాలలో ఆహార ధరలపై అస్థిరతను పెంచే అవకాశం ఉందని, అవి ప్రతీకార చర్యలకు కూడా దారితీస్తాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి చీఫ్ ఎకనామిస్ట్ పేయర్-ఒలివర్ గౌరించాస్ విలేకరుల సమావేశంలో అన్నారు. ప్రస్తుత వాతావరణంలో, ఈ రకమైన పరిమితులు ప్రపంచంలోని ఇతర దేశాలలో ఆహార ధరలపై అస్థిరతను పెంచే అవకాశం ఉంది.




భారతదేశం నుండి బాస్మతీయేతర తెల్ల బియ్యం మొత్తం ఎగుమతులు 2022-23లో 4.2 మిలియన్ల అమెరికన్ డాలర్లు కాగా, అంతకు ముందు సంవత్సరంలో 2.62 మిలియన్ల అమెరికన్ డాలర్లుగా ఉంది. భారతదేశం బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతుల ప్రధాన గమ్యస్థానాలలో థాయిలాండ్, ఇటలీ, స్పెయిన్, శ్రీలంక ఉన్నాయని తెలిపారు. దేశీయ విపణిలో బాస్మతీయేతర తెల్ల బియ్యం లభ్యతను పెంచేందుకు, స్థానిక ధరల పెరుగుదలను తగ్గించ దానికి భారత ప్రభుత్వం ఎగుమతులపై నిషేధం విధించిందన్నారు. భారతదేశం చాలా పటిష్టంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే చాలా పటిష్టంగా ఉందని



లీ చెప్పారు. భారత ద్రవ్యోల్బణం వచ్చే ఏడాది 4.9 శాతం నుండి 4.5 శాతంగా ఉంటుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ అంచనా వేస్తుంది.

# ఉత్తర ఫిలిప్పీన్స్‌ను ముంచెత్తిన వరద

## - నిరాశ్రయులైన వేలాదిమంది ఫిలిప్పీన్స్



మనీలా(ఫిలిప్పీన్స్): ఉత్తర ఫిలిప్పీన్స్ ప్రావిన్స్ లను బుధవారం భయంకరమైన టైఫూన్ ప్రభావం తో వరద ముంచెత్తింది. దీంతో దాదాపు 16,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈదురు గాలులకు ఇళ్లపై పైకప్పులు ఎగిరిపోయ్యాయి, వరద నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. కాగయాన్ ప్రావిన్స్‌లోని అపర్రి పట్టణంలోని ఫుగా ద్వీపంలో తుఫాన్ ప్రభావం అధికంగానే ఉన్నప్పటికీ ప్రాణనష్టం సమాచారం తెలియలేదు. అధిక ప్రమాదం ఉన్న తీర గ్రామాల నుండి 15,843 మందిని తర లించారు. ముందు జాగ్రత్తగా పాఠశాలలు, కార్యాలయాలు మూసివే శారు. తుఫాన్ కారణంగా ఉత్తర ప్రావిన్సులలోని వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. బుధవారం ఉదయం అపర్రి పట్టణంలోని లుజోన్ జలసంధిలోని బాబూయాన్ దీవుల తీరప్రాంత జలాలపై తీవ్ర గాలులు వీస్తున్నట్లు సమాచారం.

ఉత్తర తీర ప్రాంత పట్టణాలు దెబ్బతింటున్నాయని కగాయన్ గవర్నర్ మాన్యుయెల్ మాంబా చెప్పారు. సముద్రం నుండి వచ్చే అలల ఉప్పెనలతో ఇళ్ల పైకప్పులు ఎగిరిపోతున్నాయని సమాచారం అందుతోంది. టైఫూన్ దాటిన తర్వాత నష్టం అంచనా తెలుస్తుంది. అయితే డోక్సూరి దెబ్బకు ముందు నెలరోజుల పాటు పొడిగా ఉన్న కాగయాన్ లోయ యొక్క మొక్కజొన్న, వరి పొలాలకు విస్తృతమైన నష్టం వాటిల్లుతుందని మాంబా చెప్పారు. భారీ వర్షాలతో నాలుగు పట్టణాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారం నెలకొంది.

3,700 మందికి పైగా అంతర్-ద్వీప ఫెర్రీ ప్రయాణీకులు, కార్గో ట్రక్కు డ్రైవర్లు, దాదాపు 100 మంది ప్రయాణీకులు, కార్గో నౌకలు, మోటారు బంకాస్, నో సెయిల్ ఆర్డర్ విధించిన అనేక ఓడరేవులలో చిక్కుకుపోయారని ఫిలిప్పీన్స్ కోస్ట్ గార్డ్ తెలిపింది.



# ఆస్ట్రేలియా తీరానికి 100కు పైగా తిమింగలాలు

## - వాటిలో 51 మృతి -



ఆస్ట్రేలియా: పశ్చిమ ఆస్ట్రేలియా తీరంలో సుమారు 100 పైలట్ తిమింగలాలు సముద్రతీరానికి చేరుకున్నాయి, వీటిలో కనీసం 51 కొట్టుమిట్టాడుతూ మరణించినట్లు అధికారులు తెలిపారు. ప్రాణాలతో ఉన్నవాటిని తిరిగి సముద్రంలోకి పంపించే ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిలో ఇంకా 46 తిమింగలాలు సజీవంగా ఉన్నాయన్నారు. వాటిని తిరిగి లోతైన నీటిలోకి వెళ్లేలా ప్రయత్నిస్తున్నారు. వీటిని రక్షించేందుకు రెస్క్యూ బృంధంలో పెర్త్ జూ నుండి పశువైద్యులు, సముద్ర జంతుజాల నిపుణులు, అధిక సంఖ్యలో వాలంటీర్ల సహాయం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని చెప్పారు.



# 3000 కార్లతో వెళ్తున్న కార్గో షిప్‌లో మంటలు

నెదర్లాండ్స్: నెదర్లాండ్స్‌లోని ఉత్తర సముద్రంలో సుమారు 3000 కార్లను తీసుకెళ్తున్న కార్గో షిప్‌లో మంటలు చెలరేగడంతో ఒకరు మృతి చెందగా, మరి కొందరు గాయపడ్డారని ఆ దేశ కోస్ట్‌గార్డ్ అధికారులు బుధవారం తెలిపారు. పనామాలో నమోదైన ఫ్రీమాంటిల్ హైవే ఓడ జర్మనీ నుండి ఈజిప్ట్‌కు 2,857 కార్లను రవాణా చేస్తున్న సమయంలో ఈ ఘటన సంభవించిందని అన్నారు. ఎలక్ట్రిక్ కారు మంటలు చెలరేగినట్లు అనుమానిస్తునట్లు అధికారులు తెలిపారు. మంగళ వారం రాత్రి మంటలు చెలరేగినప్పుడు ఓడ 23 మంది సిబ్బందితో అమేలాండ్ ద్వీపానికి ఉత్తరంగా 27కి.మీ దూరంలో ప్రయాణిస్తోందని చెప్పారు. సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా విఫలమైందని కోస్ట్‌గార్డ్ సిబ్బంది తెలిపారు. నౌకలో గాయపడిన సిబ్బందిని హెలికాప్టర్‌లో ప్రధాన భూభాగంలోని ఆసుపత్రులకు తరలించారని చెప్పారు.

# ఒకప్పుడు వెయిటర్.. ఇప్పుడు చైనా పుస్తకాల్లో ఆయనపై పాఠం..



సాధారణంగా మన ఇండియన్ సినిమాల గురించి విదేశీ పత్రికల్లో ప్రస్తావిస్తేనే మనం ఎంతో గర్వంగా ఫీల్ అవుతాం. మన భారతీయ సినిమా ఖ్యాతి ప్రపంచ స్థాయికి ఎగబాకిందని గొప్పగా చెప్పుకుంటాం. అలాంటిది.. ఓ భారతీయుడిపై విదేశీ పాఠశాల పుస్తకాల్లో ఓ పాఠం చేర్చితే ఇంకెలా ఉంటుంది? మనోడురా అంటూ కాలర్ ఎగరేస్తాం. ఇప్పుడు అలాంటి అరుదైన గౌరవాన్నే దేవ్ రతూఢీ దక్కించుకున్నాడు. ఒకప్పుడు పొట్టకూటి కోసం వెయిటర్‌గా పని చేసిన దేవ్.. ఇప్పుడు చైనాలో మోస్ట్ పాపులర్ నటుల్లో ఒకడిగా ఎదిగాడు. జీరో నుంచి హీరోగా ఎదిగిన ఆయన జీవితం ఎంతో స్ఫూర్తిదాయమైనది కావడంతో.. అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఆయనపై ఒక పాఠ్యాంశాన్ని చేర్చారు.

ఈ దేవ్ రతూఢీ ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని తెహ్రీ గర్వాల్ జిల్లాలో కెమ్రియా సౌర్ అనే గ్రామంలో 1976లో జన్మించాడు. ఆయన తండ్రి ఒక రైతు. చిన్నప్పటి నుంచే ఆయన బ్రూస్‌లీకి వీరాభిమాని. ఆ అభిమానంతో కరాటే ఛాంపియన్‌గా ఎదగాల ని దేవ్ అనుకున్నాడు. కానీ.. కుటుంబ ఆర్థిక సమస్యల కారణంగా, తన కలని పక్కనపెట్టేశా డు. దాదాపు పదేళ్ల పాటు చిన్నాచితక పనులు చేసి, కుటుంబాన్ని పోషించాడు. 2005లో చైనాలోని ఓ భారత రెస్టారెంట్‌లో రూ.10వేల జీతానికి ఉద్యోగంలో చేరాడు. అక్కడి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ.. ఓ ప్రముఖ హోటల్‌లో మేనేజర్‌గా ఉద్యోగం సాధించాడు. ఆదాయం పెరగడంతో.. చైనాలోని షియాన్ సిటీలో రెడ్ ఫోర్ట్ పేరుతో ఒక రెస్టారెంట్‌ని ప్రారంభించాడు. ఆ తర్వాత బీజింగ్‌తో పాటు ఇతర నగరాల్లోనూ బ్రాంచీలు ఓపెన్ చేశాడు. ఇలా బిజినెస్‌లో దూసుకుపోతున్న దేవ్ రతూఢీకి 2016లో ఒక ఆఫర్ వచ్చింది. ఆయన రెస్టారెంట్‌కు వచ్చిన ఓ దర్శకుడు.. సినిమాల్లో నటిస్తావా? అని అడగ్గా.. అందుకు ఆయన సరేనని తలూపారు. అలా 'స్పెషల్ స్వాట్' అనే ఓ చైనీస్ వెబ్ సిరీస్‌లో ఆయనకు నెగెటివ్ రోల్‌లో నటించే ఛాన్స్ దక్కింది. అది పెద్ద హిట్ అవ్వడంతో దేవ్ నటనకు మంచి పేరు రావడంతో.. ఆయనకు వరుసగా అవకాశాలు వచ్చాయి. ఇప్పటివరకూ 35చైనీస్ సినిమాలు, సిరీస్‌లలో నటించిన ఆయన.. చైనా సినీరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఇలా వెయిటర్ నుంచి పాపులర్ నటుడిగా, బెస్ట్ సీఈవోగా ఎదగడంతో.. విద్యార్థుల్లో ప్రేరణ కలిగించేందుకు దేవ్ స్ఫూర్తిదాయక ప్రస్థానంపై ఏడో తరగతి ఇంగ్లీష్ పుస్తకాల్లో పాఠ్యాంశాన్ని తీసుకొచ్చింది షాంగ్జీ ప్రావిన్స్.